నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం
24-3-2024
పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# నేటి నుంచే ఐపీఎల్ టికెట్ల విక్రయాలు

## - నగరంలో ఈ నెల 31, ఏప్రిల్ 3న ఐపీఎల్ మ్యాచ్
## - ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం



విశాఖపట్నం, మార్చి 23, మేజర్‌న్యూస్ : పీఎం పాలెం లోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లకు సంబంధించి ఈ నెల 24 నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయించనున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్-కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మిగతా 2లో

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, మార్చి 23, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగర పరిధిలోని చినగదిలి వద్ద గల ఈవీఎం గోదాములను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున శనివారం తనిఖీ చేశారు. ప్రతి మూడు మాసాలకు చేసే తనిఖీలో భాగంగా గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల గల వీవీ ప్యాట్లను,ఇతర సామగ్రిని స్వయంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును గమనించిన ఆయన సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు మిగతా 2లో



# డ్రగ్స్ పేరిట దొంగాట..!

**విశాఖపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ పేరిట విశాఖలో దొంగాట ఆడుతున్నారు. ప్రశాంత విశాఖపై మాదక ద్రవ్యాల ముద్ర వేసేస్తున్నారు. ఇంతకీ డ్రగ్స్ విశాఖలో ఎంత మంది వాడుతున్నారో ఆ సంగతి పక్కన పెడితే ఇటీవల మాత్రం మాదక ద్రవ్యాల పేరిట విశాఖ పరువు రోడ్డున పడేసేందుకు అన్ని పార్టీలు తెగ ఉత్సాహ పడుతున్నాయి. బీజేపీ, టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలన్నీ విశాఖ కేంద్రంగానే రాజకీయం చేయాలని చూస్తున్నాయి. అందుకే వాటి దృష్టి అంతా ఇప్పుడు విశాఖను సర్వ నాశనం చేయాలని కంకణం కట్టుకున్నట్టుగా ఒక పార్టీ తర్వాత మరో పార్టీ విశాఖను ఆడిపోసు కుంటున్నాయి. గత మూడు రోజులుగా పాడిందే మిగతా 2లో

భుజం తడుముకుంటున్న రాజకీయ పార్టీలు!

విశాఖ పరువు తీసేస్తున్న పార్టీల నేతలు

ఆచితూచి నిగ్గు తేల్చే పనిలో సీబీఐ

దోషులను కఠినంగా శిక్షించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాధం

## రాష్ట్ర ప్రయోజనాలే
# లక్ష్యంగా కూటమి ఏర్పాటు..

### సీట్లు త్యాగాలు చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది
### అధికార వైసీపీ ఆగడాలపై అప్రమత్తంగా ఉండాలి
### టీడీపీ వర్క్ షాప్‌లో అభ్యర్థులకు చంద్రబాబు దిశా నిర్దేశం



పార్వతీపురం, మార్చి 23, మేజర్‌న్యూస్: రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా కేవలం రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ఆవిర్భవించిందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 400 ఎంపీ సీట్లు, రాష్ట్రంలో 160 అసెంబ్లీ సీట్లతోఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ కుటిల రాజకీయ ప్రయోగాలకు కుతంత్రాలకు మరోమారు తెరతీస్తుందని అభ్యర్థులంతా చివరి నిమిషం దాకా అప్రమత్తంగా ఉండి వైఎస్ఆర్సిపి కుతంత్రాలను తిప్పి కొట్టాలని మిగతా 2లో

## చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీలు
# ముమ్మరం చేయాలి

### రౌడీ షీటర్ లు, చెడు నడత కలిగిన వారి పై బైండోవర్ లు చేయాలి
### - జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.



2 లో

## ఎన్నికలను సమర్ధవంతంగా
# ఎదుర్కొందాం గౌతు శిరీష..?



మందస, మార్చి 23 మేజర్‌న్యూస్: రామన్న ఎన్నికల్లో అధికార పార్టీని సమర్ధవంతంగా ఎదుర్కొందామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇంచార్జీ గౌతు శిరీష టిడిపి కేడర్ కు విజ్ఞప్తి చేశారు, ఇప్పటి నుండే అధికార పార్టీ తన వికృత చేష్టలకు తెరలేపిం దని ఇటువంటి కార్యక్రమాలపై ఎన్నికల అధికారికి దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ను అందరూ మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని ఎప్పటికప్పుడు మిగతా 2లో

## దేశ పాత్రుని వానిపాలెంలో
# అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు

### స్పందించని మైనింగ్ రెవెన్యూ అధికారులు


2 లో

## విభిన్న ప్రతిభావంతులకు
# ప్రత్యేక సదుపాయాలు

### స్వీప్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి


2 లో

# డ్రగ్స్ పేరిట దొంగాట....!

మొదటిపేజీ తరువాయి

పాటగా విశాఖ కేంద్రంగా గంజాయి, డ్రగ్స్ అంటూ ఊకదంపుడు ప్రసంగాలతో అన్ని పార్టీల నేతలు కూడా విశాఖపై నోరు పారేసుకుంటున్నారు. ఈ అసత్య ప్రచారాన్ని నిజమేకాబోలు అని నమ్మిన జనం మాత్రం విశాఖ వాసులందరికీ ఇదే వ్యాపారం అన్నట్టు ఇక్కడొద్దు...వచ్చేయ్ మనూరు...అంటూ కబుర్లు పెట్టే వారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగింది. ఇంతకీ అసలేం జరిగిందంటే...!

విశాఖలో సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు చెందిన రొయ్యల మేత పేరుతో డ్రగ్స్ దిగుమతి అయ్యింది. మార్చి 16న ఓ షిప్‌లో డ్రగ్స్ విశాఖకు వచ్చినప్పటికీ 21వ తేదీ వరకు ఆ గుట్టు పెరుమాళ్లకే ఎరుక. డ్రగ్స్ సంగతి అత్యంత రహస్యంగా వుంచారు. 21వ తేదీన డ్రగ్స్ సంగతి బయట పడ్డ వెంటనే అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకున్నారంటే వారంతా ఎంతకి తెగించారో ఇట్టే ఊహించుకోవచ్చు. దీంతో ఈ డ్రగ్స్‌తో వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం, బిజెపి పార్టీల పాత్ర వున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. నిఘా వ్యవస్థ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి దోషులు ఎంతటివారైనా రాజకీయ ప్రలోభాలకు గురికాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలంతా ముక్త కంఠంతో కోరుతున్నారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ బ్రెజిల్ నుంచి సంధ్యా మెరైన్ ఎక్స్‌పోర్ట్సుకు డ్రగ్స్‌తో కూడిన కంటైనర్ విశాఖపట్నం వచ్చిందని శుక్రవారం మీడియాకు తెలిపారు. ఇంత యధేచ్ఛగా డ్రగ్స్ విశాఖపట్నంకి వచ్చిందంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యంగా వున్నాయో అర్ధమౌతుంది. సంధ్యా మెరైన్ ఎండి కూన వీరభద్రరావు, డాక్టర్ కె.వి.ప్రసాదరావు ఇద్దరు కలిసి ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ వ్యాపారం చేస్తున్నారు. డాక్టర్ కె.వి.ప్రసాదరావు స్వయాన బిజెపి రాష్ట్ర అధ్యక్షరాలు పురధేశ్వరి వియ్యంకుడు. వీరు పినాకిల్ హాస్పటల్‌ను కూడా నడుపుతున్నారు. సమాజానికి సేవ చేయాల్సిన వారు డ్రగ్స్ దిగుమతి చేసే వ్యాపారం చేయడమంటే ఈ సమాజాన్ని మరింత దిగజార్చడమేనని సీపీఎం కార్యదర్శి కె. లోకనాథం ఆరోపించారు. వీరికి బిజెపి, తెలుగుదేశం పార్టీతో ప్రత్యక్షమైన సంబంధాలు వున్నట్లు ఆరోపణలు వున్నాయి. ప్రభుత్వ సహకారం కూడా వున్నట్లు అర్ధమౌతుంది. దిగుమతి చేసిన డ్రగ్స్ విలువ రూ.50వేల కోట్లు వుంటుందని అంచనా. ఈ దిగుమతి అంతా విశాఖ కంటెయినర్ టెర్మినల్ నుండే జరిగింది. రూ. 50వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడిన కంటెయినర్ టెర్మినల్‌ను ముంబాయికి చెందిన జె.ఎం. భక్సీ అనే సంస్థ నిర్వహిస్తుంది. విశాఖ కంట్కెనర్ టెర్మినల్ 33 ఏళ్ళు పాటు పిపిపి విధానంలో 2002లో ఆనాటి కేంద్ర బిజెపి వాజ్‌పేయి ప్రభుత్వం లీజుకిచ్చింది. అప్పటి నుండి జె.ఎం. భక్సీ నిర్వహణ చేస్తున్నారు. ఈ సంస్థకు సంధ్యా ఆక్వా సంస్థకు మధ్య ఎలాంటి సంబంధాలున్నాయో బహిర్గతం చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తోంది. విశాఖకు వచ్చే ప్రతి కంటెయినర్‌ను స్కాన్ చేసి లోపల కార్గో ఏమిటో నిర్ధారించాలి. కాని అనేక ఏళ్లుగా అలా జరిగినట్లు లేదు. ప్రైవేట్ సంస్థ క్రింద పోర్టు బెర్తులు నిర్వహించడం కారణంగానే ఎలాంటి ప్రభుత్వ నిఘా...తనిఖీలు లేకుండా ఎంచక్కా తరలించుకుపోతున్నారు. విశాఖ కారణంగా ఆంధ్ర రాష్ట్రం ఇప్పుడు గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే రాష్ట్రంగా రాజకీయ నేతలు పేర్కొనడం పట్ల విశాఖ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఎవరికో అంటాల్సిన మురికి విశాఖపై బురద జల్లడమేంటని ప్రశ్నిస్తున్నారు.

అక్రమ డ్రగ్స్‌ను ఉక్కు పాదంతో అణచి వేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగాలన్నీ ఎన్నికల సమయంలో బిజీగా ఉంటాయని పసిగట్టిన రాజకీయ నేతలే అక్రమ మార్గంలో రూ. వేల కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలు దిగుమతి చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. కోట్లాది రూపాయల డ్రగ్స్ ప్రశాంత విశాఖలో పట్టుపడడం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ సంస్థపై సమగ్ర విచారణ చేపట్టి, వారు చేస్తున్న వ్యాపారాలపై కూడా దర్యాప్తులు చేయాల్సిందిగా ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. ఈ సంఘటన జరిగి సుమారు నాలుగు రోజులైనా దానికి బాధ్యులైన వారిని ఎందుకు కస్టడీలోకి తీసుకోకుండా జాప్యం చేస్తున్నారనే దానిపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. దీనిపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

# రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ఏర్పాటు..

మొదటిపేజీ తరువాయి

పిలుపునిచ్చారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీ భాజపా జనసేనల కూటమికి విశేష ఆదరణ ఉందని పోలింగ్ వరకు దానిని సానుకూల దృక్పథంతో తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తదనంతరం అధికారంలోకి రావడంతోనే రాష్ట్ర ప్రయోజనాలే పరమావళిక ముందుకు వెళ్తామని అన్నారు. శనివారం ఒకరోజు తెదేపా కార్యకర్తల వర్క్ షాపును విజయవాడలోని ఏ వన్ కన్వెన్షన్ లో చేపట్టారు. ఈ కార్యక్రమానికి పార్వతిపురం మన్యం జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన కీలక నేతలు అభ్యర్థులతో పాటు వెళ్లి హాజరయ్యారు. సాలూరు నియోజకవర్గం నుండి గుమ్మడి సంధ్యారాణి పార్వతీపురం నుండి బోనాల విజయ్ చంద్ర తో పాటు క్లస్టర్ ఇన్చార్జిలు నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, గురుపార్ నియోజకవర్గం నుండి అభ్యర్థి తోయిక జగదీశ్వర్తో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు పొట్నూరు వెంకట నాయుడు పాలూరి శ్రీనివాసరావు పాలకొండ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నిమ్మక జయకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఓటమిలో భాగంగా సీట్లు కోల్పోయిన అభ్యర్థులందరికీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చి సర్ది చెప్పారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు ముడిపడి ఉన్నందున ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఓటమి నుండి ఏ అభ్యర్థి నిలబెట్టిన మిగిలిన పార్టీల నుండి బదలాయింపు జరగాలని ఆ విధంగా కార్యకర్తలు చిత్తశుద్ధితో ముందుకు పోవాలని సమన్వయం చేసుకొని మూడు పార్టీల నేతలు అభ్యర్థులకు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ బోల్ మేనేజ్మెంట్ అత్యంత కీలకమైనందున ఆఫీసుగా అభ్యర్థులతో పాటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు సమాలోచనలు చేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. మరింత ముఖ్యంగా టిక్కెట్లు పొందిన అభ్యర్థులు బేసిజాలకు పోకుండా అసంతృప్తులను ఎట్టి పరిస్థితుల్లో సానుకూల దృక్పథంతో బొజ్జగించి కలుపుకొని పోయి గౌరవించాలని నెల రోజుల్లో అభ్యర్థుల ప్రదర్శన బాగులేకపోతే చివరి నిమిషంలోనైనా టికెట్ మారే ప్రమాదం లేకపోలేదని దాన్ని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో దిగు స్థాయి నాయకత్వం నుండి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు కలుపుకు పోవాలని సూచించారు. ఫేక్ పోస్టులతో అప్రమత్తంగా ఉండండి.. అధికార వైసిపి దిగజార్చుడు రాజకీయాలకు పోయి ప్రజలను గందరగోళంలో నెట్ ఎందుకు ఫేక్ పోస్టులను ప్రసార మాధ్యమాలలో సృష్టిస్తుందని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇటీవల భారతీయ జనతా పార్టీకి పురందేశ్వరి రాజీనామా చేసినట్లు వార్తలు పుట్టించడం వెనుక వారి దుర్మార్గం బట్టబయలు అయిందని అన్నారు. తనపై కూడా బిజెపి టిడిపి టిడిపిలో పొత్తు తాత్కాలికమని నోట్ చేర్చారని ఎద్దేవా చేశారు. కల్పిత పోస్టులపై ధీటుగా సమాధానం ఇవ్వాలని క్షేత్రస్థాయిలో ప్రజలు గందరగోళానికి లోన్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని సెలవిచ్చారు. జిల్లాల వారి అభ్యర్థులతో పరిశీలకులు నెలరోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలు షెడ్యూలు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. ప్రణాళిక ప్రకారం ప్రచారాన్ని ముందుకు పోనిచ్చి పోలింగ్ డే నాడు మరింత అప్రమత్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అధికార పార్టీ నుండి హింసాత్మక సంఘటనలు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు నియోజకవర్గ పరిస్థితులను ఐకామాండ్ దృష్టికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేసినట్లు విశ్వసనీయ సమాచారం

# దేశ పాత్రుని వానిపాలెంలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు

పరవాడ మార్చి 23 మేజర్ న్యూస్ మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి వీటిపై స్పందించాల్సిన మైనింగ్ రెవెన్యూ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరించడంతో అక్రమ గ్రావెల్ తవ్వకాలు ప్రతిరోజూ కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలో ప్రధానంగా దేశపాత్రుని వానీపాలెం, పరవాడ, ఈ బోనంగి తదితర గ్రామాల పరిధిలో ప్రతిరోజు రాత్రిపూట గ్రావెల్ త్రవ్వకాలు మితిమించిపోతున్నాయి. దేశపాత్రునిపాలెం సర్వే నంబర్ 358 మరియు 359 నందు గత రెండు రోజుల నుండి భారీగా అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్న అధికారులుకు ఫిర్యాదులు వెళుతున్న పట్టించుకోవట్లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ%శీ% గా గ్రావెల్ త్రవ్వకాలు చేపట్టి అక్రమ గ్రావెల్ తవ్వకం దారులు ముఠాగా ఏర్పడి దందాలు చేస్తున్న మైనింగ్ రెవెన్యూ పోలీస్ అధికారులు అక్రమ గ్రామీణ ప్రభ కందారులకు తమ సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా రాత్రిపూట మట్టి తవ్వుతున్న అక్రమదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నేటి నుంచే ఐపీఎల్ టికెట్ల విక్రయాలు

మొదటిపేజీ తరువాయి

జరగనున్న మ్యాచ్ కోసం 24వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి, ఈ నెల 31న ఢిల్లీ క్యాపిటల్స్-చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌కు 27వ తేదీ నుంచి పేటీఎం, పేటీఎం ఇన్‌సైడర్, ఢిల్లీ క్యాపిటల్స్ వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లను పీఎం పాలెంలో ఉన్న స్టేడియం 'బి' గ్రౌండ్, నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెడెమ్షన్ కౌంటర్లలో ఏప్రిల్ 3వ తేదీ మ్యాచ్‌కు 26 తేదీ నుంచి, ఈ నెల 31వ తేదీ మ్యాచ్ కోసం 27వ తేదీ ఉదయం 11 గంటల నుంచి రెడీమ్ చేసుకోవచ్చు.

టికెట్ల ధరలు ఇలా..

రూ. 7,500, రూ. 5,000, రూ. 3,500, రూ. 3,000, రూ. 2,500, రూ. 2,000, రూ. 1,500, రూ. 1,000 విలువ చేసే టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

చేశారు. భద్రతా ప్రమాణాల్లో ఎటువంటి లోపం ఉండరాదని, అందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, భీమిలి ఆర్.డి.ఓ ఎస్.భాస్కర్ రెడ్డి, రూరల్ మండల తహశీల్దార్ ఎం.శివన్నారాయణ, ఈవిఎం మేనేజ్ మెంట్ నోడల్ అధికారి మరియు జిల్లా సహకార అధికారి టి.ప్రవీణ, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొందాం గౌతు శిరీష..?

మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీ దురాగతాలని ఎన్నికల అధికారకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులను వేగవంతంగా చర్యలు తీసుకుంటున్న అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సజావుగా సాగడానికి ఎన్నికల కమిషన్ పారదర్శకత ఎంతో అవసరమని స్పష్టం చేసారు.

# చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలి

అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీక్రిష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన, ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి. కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నందు ఎంపీ అనకాపల్లి 7 ఎమ్మెల్యే నియోజకవర్గాలు అనగా అనకాపల్లి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, పెందుర్తి(పాక్షికం) లకు జిల్లాలో జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎస్పీ ప్రత్యేక కార్యచరణతో అమలు చేయాల్సిన ప్రణాళికలను దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించిన కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి అలసత్వం వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాలో 9 చెక్ పోస్ట్ లను జిల్లా పోలీసులతో పాటు కేంద్ర పోలీస్ దళాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి మాదకద్రవ్యాలు, నాటు సారా, మద్యం అక్రమ రవాణా నిరోధించడం, నగదు, ఉచిత కానుకలు తదితర వస్తువులను అరికట్టాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. రౌడీ షీటర్ లు, చెడు నడత కలిగిన వారి పై బైండోవర్ లు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 6 గురు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీకె.వి.సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు,ట్రైనీ డీఎస్పీ భవ్య, ఇనస్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్ర శేఖర్, అప్పలనాయుడు, గణేష్ మరియు కుమారస్వామి ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు

# ఖేలో ఇండియా వూషూ నేషనల్ టోర్నమెంటుకు గండి జ్యోతి

నర్సీపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ : ఈనెల 26 నుండి 29 వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో జరగనున్న సబ్ జూనియర్ నేషనల్ వూషూ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున నర్సీపట్నం క్రీడాకారిణి గండి జ్యోతి పాల్గొంటున్నారని సీనియర్ కోచ్ ఎర్రా శేఖర్ తెలిపారు. ఈమె 48కేజీల విభాగం గర్ల్స్ కేటగిరిలో పోటీ పడుతున్నారన్నారు. గత ఏడాది సెప్టెంబర్ లో శ్రీకాకుళం జిల్లాలో జరిగిన స్టేట్ వూషూ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ పోటీలకు ఆమె అర్హత సాధించిందని ఆయన తెలిపారు. జాతీయ పోటీలలో మెడల్ సాధించి, నర్సీపట్నం ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని నింజాస్ అకాడెమీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సుతాపల్లి శ్రావణ్, సుతాపల్లి శ్రీకాంత్, ఎన్ ఐ ఎస్ వూషూ కోచ్ ప్రియాంక ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సహచర బాక్సింగ్ క్రీడాకారులు, తల్లిదండ్రులు, నింజాస్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు



# రామమందిర పున: ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, మార్చి 23 , మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని పెద్ద వీధిలో శ్రీసీతారామమందిర పున:ప్రతిష్ట మహోత్సవములు రెండవ రోజు అయిన శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ఉదయ%శీ% ప్రాత: కాల మండప అర్చన ఔపాసనాలు , కుంకు మార్చనలు, గోపూజ, మహాసౌర పూర్వక సూర్యనమస్కారములు, క్షీరాదివాసములు, తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీసీతారా మమం దిర పునః ప్రతిష్ట మహోత్సవంలు సందర్భ ముగా గ్రామ పురోహితులు బంకుపల్లి కృష్ణ మూర్తిశర్మ, బంకు పల్లి సూర్యనారాయణ శర్మ (సూర్యం పంతులు) సంపూర్ణ పర్యవేక్షణలో అదేవిధంగా తెలుగు పండితులు, పురాణవాచ స్పతి, పు%శీ%భావ సరస్వతి బంకుపల్లి లక్ష్మీనారా యణశర్మ, మహమిడి ప్రసాద్ శర్మ, బంకుపల్లి లలితా సింహాచల గురునాథశర్మ(కిరణ్), అంపోలు సంతోష్ కుమార్ శర్మ తదిత రుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. శ్రీరామ మందిర ప్రతిష్టా మహో త్సవములు సంద ర్భముగా పలు సాంస్కృతిక కార్య క్రమాల ను నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాశరావు, మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణమ్మ , గుంట్రేడ్డి హరికుమార్ , గుల్ల శంకర్రా వు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి తుచ తప్పకుండా పాటించాలి



గరుగుబిల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తుచ తప్పకుండా అమలు చేయాల ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయ ణ అన్నారు. మండల పరిధి లోని వల్లరిగుడబ గ్రామంలో ఎఫ్ ఎస్ టి టీంతో కలిసి ఎన్నికల ప్రవర్తన నియ మావళిని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ స్థాయి అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు విష యంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొన్నారు. ఎన్ని కలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తగుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమా వళి అమల్లో నిర్లక్ష్యం ఉండ రాదని ఎంపీడీవో సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఎన్ని కల కమీషన్ నియమాలు తుచ తప్పక పాటిం చాలని పేర్కొన్నారు. ఈపరిశీలన లో ఎఫ్ ఎస్ టి అధికారులు బర్లి గౌరీ శంక ర్రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి డొక్కర దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# నర్సీపట్నంలో జర్నలిస్టుల నిరసన



నర్సీపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ : భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జర్నలిస్టులు నిర్వహిస్తున్న కోర్కెల దినంలో భాగంగా నర్సీపట్నంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలోని అల్లూరి విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సంస్థలు, జర్నలిస్టుల భద్రతకై ప్రత్యేక చట్టం చేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు యాజమాన్యాలు కనీస వేతనాలు ఇవ్వాలని,60 సంవత్సరాల వయసు నిండిన జర్నలిస్టులకు 5వేల రూపాయల పెన్షన్ అందించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకుడు సిహెచ్ బిఎల్ స్వామి, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి బేరా బాబ్జి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నర్సీపట్నం ఏరియా అధ్యక్షుడు విజయ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మద్దు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి పసుపులేటి ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టు చుక్కల రాము,రామకృష్ణ, రాము, తేజ, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సూర్యప్రకాష్ కు ఘన సన్మానం



గరుగుబిల్లి , మార్చి 23 , మేజ ర్ న్యూస్: ఈప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందించాలన్న లక్ష్యంతో తన స్వగ్రామమైన రావుపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిష్ణాతులైన వైద్యులచే వైద్య అందించిన ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ సూర్య ప్రకాష్ ను సన్మానిం చడం తమకెంతో ఆనందంగా ఉంద ని ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వార పురెడ్డి రామ్మోహనరావు తో పాటు రావుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, మాజీ ఎంపీ టీసీ సభ్యురాలు గుల్ల అన్న పూర్ణమ్మ, కాపారపు శివున్నాయు డులు అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామా నికి చెందిన ప్రస్తు తం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ లో ప్రముఖ కార్డియాల జిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుల్ల సూర్య ప్రకాశరావును డాక్టర్ రామ్మోహ నరావు తో పాటు మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, మాజీ ఎం పి టి సి సభ్యురాలు అన్నపూర్ణమ్మ , కాపారపు శివున్నాయుడులు శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. అనంతరం జరిగిన సమా వేశంలో వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంతటి ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహిం చడం ఇదే ప్రధమమని పేర్కొ న్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యం తో పాటు ఖరీదైన మందులను అంద జేయడం పట్ల వైద్య సహా యం నిమిత్తం వచ్చే పలు గ్రామాల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశా రని తెలిపారు. వైద్య సహా యం నిమిత్తం వచ్చే పలు గ్రామాల ప్రజలకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా ఉండేలా డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ రామ్ నరేష్ లు ఏర్పాట్లు చేయించా రన్నారు. ఈకార్యక్రమంలో బొబ్బిలి ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్, గుంట్రేడ్డి హరికుమార్, గుల్ల శంకరరావు , తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతులకు

# ప్రత్యేక సదుపాయాలు

విజయనగరంబ్యూరో మార్చి 23 ః(మేజర్ న్యూస్) ప్రతీఒక్కరూ ఓటు విలువను తెలుసుకొని, రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఓటు వేయడానికి వీలుగా విభిన్న ప్రతిభావంతులకు కొన్ని ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మొసానిక్ లాడ్జ్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు విభిన్న ప్రతిభావంతుల ర్యాలీ శనివారం నిర్వహించారు. మొసానిక్ టెంపుల్ వద్ద ఈ ర్యాలీని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ఓటు ప్రాధాన్యతను ప్రతీఒక్కరూ గుర్తించాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులు తమ ఓటు హక్కును వినియోగించేందుకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. సదరం సర్టిఫికేట్ ప్రకారం 40 శాతం కంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్నవారు, తాము ఇంటినుంచే ఓటు వేసుకొనే సదుపాయం ఉందన్నారు. అలాగే అవసరమైన వారికి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని, పోలింగ్ కేంద్రాలవద్ద వలంటీర్లను, వీల్ ఛైర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సౌకర్యాలను వినియోగించుకొనేందుకు సక్షం యాప్ ద్వారా ముందుగా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అంధులకోసం బ్రెయిలీ లిపిలో నమూనా బ్యాలెట్ పత్రాన్ని కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ప్రత్యేక సైన్ లాంగ్వేజీల్లో బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఎడి జగదీష్, పెద్ద సంఖ్యలో విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్పూర్తితో

# పోరాటాలను చేయాలి



అచ్యుతాపురం మార్చి 23 మేజర్ న్యూస్..భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా మోసయ్య పేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు పూలమాల వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరావు మాట్లాడుతూ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు జీవితాలు నేటి యువతకు ఎంత ఆదర్శంగా తీసుకుని దేశంలో కుల, మతాల మధ్య చిచ్చులేపుతున్న నేటి బిజెపి మతోన్మాదం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ పూనారు. దేశంలో కార్పొరేట్ శక్తులు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు పై భగత్ సింగ్ స్పూర్తితో పోరాటం చేయాలని అన్నారు సిఐటియు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే సోమినాయుడు, కడారి అప్పారావు, చందకు నరసింహమూర్తి సింహాద్రి చుక్కల నర్సింగరావు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నేడే యల్లమ్మ తల్లి మారువారం



భీమునిపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ : స్థానిక రెల్లి వీధిలో వున్న యల్లమ్మ తల్లి మారువారం పండగ నేడు జరుగునని ఆలయ కమిటీ సభ్యుడు వెరుపండా శేఖర్ శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఆదివారం ఉదయం 7.00 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగు తాయన్నారు. సాయంత్రం సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

సూర్య
శ్రీకాకుళం

### శ్రీ జ్ఞానజ్యోతిలో ఘనంగా

## యూ.కే.జీ గ్రాడ్యుయేషన్ డే




**నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం మారుతీ నగర్ రెండవ వీధిలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు సూరపు కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు యూకేజీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. చిన్నారి విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చదువులో వారు చూపిన ప్రతిభను, విద్యార్థుల క్రమశిక్షణను డాక్టర్ కృష్ణారావు కొనియాడారు. చిన్ననాటి నుండి విలువలతో కూడిన విద్యనుఅందించడం వల్ల విద్యార్థుల భావి జీవితం అత్యున్నత స్థానానికి చేరేందుకు మార్గం సుగమము అవుతుందని, చిన్నారి దశలో వారిపై ప్రత్యేక శ్రద్ధతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ మన ప్రాంతములో విద్యార్థులకూ నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్న శ్రీ జ్ఞానజ్యోతి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ముఖ్యఅతిథి డాక్టర్ సూరపు కృష్ణారావు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలమల భాస్కరరావు, కరస్పాండెంట్ బోర. రామారావు, సెక్రెటరీ తర్ర. సత్యనారాయణ, డైరెక్టర్ పాగోటి.లక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవాడ కార్యశాలలో జిల్లా టిడిపి అభ్యర్థులు



**శ్రీకాకుళం, మార్చి 23, మేజర్‌న్యూస్:** విజయవాడ ఎ కన్వెన్షన్ లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల అభ్యర్థుల కార్యశాలలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా టిడిపి అభ్యర్థులు ఇచ్ఛాపురం బెందాలం అశోక్ కుమార్, పలాసగౌతు శిరీష, నరసన్నపేట బగ్గు రమణమూర్తి, ఆమదాలవలస కూన రవికుమార్, శ్రీకాకుళం గొండు శంకర్, పాతపట్నం మామిడి గోవిందరావు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులుకింజరాపు రామ్మోహన్ నాయుడు.

## ప్రోటోకాల్ నిబంధన మరిచారు

### వార్డు సభ్యులుగా నా పేరేది?



**నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయ తీ 12 వ వార్డు సభ్యుడైన గొలివి రామారావు తన వార్డు పరిధిలో గ్రామపం చాయతీ నిధులు 3 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడ శిలాఫలకంపై స్థానిక వార్డు సభ్యులుగా తన పేరు గ్రామపంచాయతీ పాలకవర్గం మరిచిందని ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ నరసన్నపేట ఈవో సవర చిన్నారావుకు ఫిర్యాదు చేశారు. శిలాఫలకంపై తన పేరును ఉద్దేశపూర్వకంగా తొలగించడంపై వార్డు సభ్యులు గొలివి రామారావు నిరసన వ్యక్తం చేశారు.

# యువతకు మార్గదర్శకుడు సర్దార్ భగత్ సింగ్

### ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ కార్యదర్శి నెయ్యల సాంబశివరాజు

**నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్:** భారతదేశ యువత, స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిన వీరులలో భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు చేసిన త్యాగాలు గొప్పవని ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ కార్యదర్శి నెయ్యల సాంబశివరావు అన్నారు. భగత్ సింగ్ 93వ వర్థంతి సందర్భంగా నరసన్నపేటలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28వ తేదీన బంగా గ్రామంలో కిషన్ సింగ్,విద్యావతి దంపతులకు జన్మించాడు. 1919 ఏప్రిల్ 13వ తేదీన జలియన్వాలాబాగ్ దారుణ సంఘటన నాటికి 12 సంవత్సరాల ఉన్న భగత్ సింగ్ పై చెరగని ముద్ర వేసింది. అప్పటి నుంచే బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడాలని నిర్ణయించుకున్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర లక్ష్యం కావాలని పోరాడుతున్న నేపథ్యంలో చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ ఏర్పడిందని వారు గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా యువతన ఐక్యం చేసి విద్యనభ్యసిస్తున్న సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు పోరాడారని అన్నారు. వలస పాలన నశించాలని ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. నేను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పిస్తానని చిరునవ్వుతో



ఉరి కంభమెక్కిన దేశభక్తుడు భగత్ సింగ్ అని అన్నారు. 23 సంవత్సరాలు వయసు కలిగిన భగత్ సింగ్,సుఖదేవ్, రాజ్ గురు విడుదల చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభమై, లాహెూర్ జైలు గోడలు బద్దలు కొట్టి విడిపించాలని లక్షలాదిమంది ప్రజలు అక్కడకు చేరుకోవడంతో నిబంధనలకు విరుద్ధంగా ఒక్కరోజు ముందే వారిని ఉరి తీయడం జరిగిందని వారు గుర్తు చేశారు. భగత్ సింగ్ ఆశయాలను, స్ఫూర్తిని, పోరాటాలను గుర్తు చేసుకున్నప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించిన వారుగా అవుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గిరీష్, సందీప్, అరవింద్ , కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లనాటి సమస్య.. వారం రోజుల్లో పరిష్కారం

### - యువత విజ్ఞప్తితో స్మశాన రహదారి సమస్య తీర్చిన కృష్ణ చైతన్య
### - బ్రహ్మరథం పట్టిన పెద్ద కరగాం గ్రామస్తులు

**నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్:** కరగాం పంచాయతీలో పెద్ద కరగాం గ్రామ స్మశానానికి దారి లేక గ్రామస్తులు నానా అగచాట్లు అవస్థలు పడేవారు. ఇన్నాళ్లు పంచాయితీని తన కను సన్నల్లో ఏలిన పాలకులు ఏనాడూ ఈ సమస్యపై పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ గ్రామస్తులందరూ ఏకతాటిపై నిలిచి మా గ్రామ స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వారం రోజుల క్రితం యువత మెల్కోని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యని కలసి ఆయన ఎదుట మొరపెట్టుకున్నారు. అడిగిందే తడవుగా.. గ్రామస్తులకు మాట ఇచ్చారు. స్మశానానికి దారిలో ఉన్నటువంటి భూ యజమానులతో మాట్లాడి వారిని ఒప్పించారు. స్మశానానికి రోడ్డు వేయడానికి మార్గం సుగమం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యను శుక్రవారం సాయంత్రం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామ మహిళలు యువకులు అందరూ పూలదండలు, పుష్పగుచ్ఛాలు, నుదుట తిలకాలు, కర్పూర హారతులతో ముంచెత్తారు. ఈ సందర్భంగా గ్రామ స్మశానానికి స్థలం అందజేసిన భూ యజమానులకు



యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య గౌరవపూర్వకంగా సత్కరించారు. అలాగే ఎన్నాళ్ళు నుండి ఇబ్బంది పడుతున్న సమస్యను వారం రోజుల్లో నెరవేర్చిన యువ నాయకులు డాక్టర్ ధర్మానికి కృష్ణ చైతన్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, మాజీ సర్పంచ్ రావాడ రామారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాగోటి ప్రభాకర్ రావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, కంబకాయ ఎంపీటీసీ పాగోటి భరద్వాజ్, తోపాటు కరగాం పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్ యుగంధర్, యూత్ సభ్యులు గణేష్ నక్క గోవిందరావు, రావాడ చిరంజీవి పలువురు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - సత్యవరంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ
### - ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం

**నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం గ్రామంలో ఎల్విఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ పిఓ పాగోటి మోహన్రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వకుళా రత్నమాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లమ్మ, ఎల్విఆర్ కళాశాల ఏడి జీ.వి జగన్నాథం పాల్గొన్నారు. అనంతరము నిర్వహించిన కార్యక్రమంలో ఏడిజీవి జగన్నాథం మాట్లాడుతూ పర్యావరణాన్ని సమతుల్యం చేసే మొక్కలు జీవకోటి ప్రణాధారమని వాటిని పరిరక్షించాలని, ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలోమొక్కలు నాటడాన్ని ప్రధాన ధ్యేయంగా చేసుకొని భవిష్యత్ అవసరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ అందించేమొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వాడకం వల్లపర్యావరణం దెబ్బతినిమానవ మనుగడకు ప్రమాదం ఏర్పడుతుందని విషపూరితమైన




ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలని అన్నారు. అనంతరము గ్రామంలో ప్లాస్టిక్ వాడకం వద్దు – మానవ జీవితం ముద్దు, ప్లాస్టిక్ వాడకు– ప్రాణం తీయకు, ప్లాస్టిక్ కవర్లను వాడడం మానేద్దాం –భూమిని కాపాడదాం అంటూ నినాదాలు చేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరంతర పటిష్ట నిఘా ఉండాలి

**పార్వతీపురం/కురుపాం, మార్చి 23, మేజర్‌న్యూస్:** రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆంధ్రా , ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు వద్ద నిరంతర పటిష్ట నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శనివారం కురుపాం మండలం మంత్ర జోల సమీపంలోని మూలి గూడ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతానికి ఎన్ని కేసులు నమోదయినవి, ఎంత మేరకు వాహనాలు సీజ్ చేసిన వివరాలను ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ షణ్ముఖరావును అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది కేసులు వరకు నమోదయ్యాయని 490 లీటర్ల నాటు సారా పట్టుబడగా, రెండు చక్రాల వాహనం, ఫోర్ వీలర్ వాహనాన్ని సీజ్ చేసినట్లు కలెక్టర్ కు తెలిపారు. అక్రమ మద్యం, నగదు తరలించకుండా 24 గంటలు నిరంతర పటిష్ట నిఘాను పెట్టాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా చెక్ పోస్ట్ తనిఖీలను కంట్రోల్ రూమ్ నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. చెక్పోస్ట్ నుండి సీసీ కెమెరాలు పని తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విధమైన



ఉదాసీనతను ప్రదర్శించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ . వెంకటరమణ, తహశీల్దార్ బి శివ శంకర్ సత్యానారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలి

### డియంఅండ్ హెచ్ఓ డా"బి జగన్నాధ రావు

**పార్వతీపురం, మార్చి 23, మేజర్‌న్యూస్:** సిబ్బంది సమన్వయం చిత్తశుద్ధితో పనిచేసే జిల్లాలో జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ బి జగన్నాధ రావు సూచించారు. శనివారం ఉదయం స్థానిక ఎన్జీవో భవనంలో ఆరోగ్య పర్యవేక్షకులు సహాయకులతో కీటక జనిత వ్యాధుల నియంత్రణపై రీ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దోమల వ్యాప్తి నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆరోగ్యపరమైన అంశాలను పరిరక్షించడంలో సిబ్బంది అలక్ష్యం ప్రదర్శించరాదని అన్నారు. ఎప్పటికప్పుడు సర్వేలు చేపట్టి మలేరియా డెంగు వ్యాధి బారిన పడిన రోగులను గుర్తించి సకాలంలో సత్వర వైద్య సేవలు అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్




జగన్మోహన్రావు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్ డాక్టర్ శ్రీధర్ ఏమో సూర్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపురం రాజన్నకు వరప్రసాదిని..

### - నమ్ముకున్న గ్రామం నుండి ఎన్నికల ప్రచార ప్రారంభం
### - అడుగడుగునా రాజన్న దొరకు జేజేలు స్వాగత సుమాలు

**సాలూరు, మార్చి 23, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర మరో మారు గెలుపు కోసం తన ఎన్నికల ప్రచారాన్ని శనివారం నాయకులు, కార్యకర్తలు శ్రేణుల నడుమ అట్టహాసంగా ప్రారంభించారు. ఎప్పటి మాదిరే ఐదోసారి ఎమ్మెల్యే ఎన్నికకు తాను నమ్ముకున్న శివుని ఆశీస్సులు పొందుతూ ముందుకు పోవాలన్న ఆలోచనతో సాలూరు మండలంలోని శివరాంపురం గ్రామం నుండి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. రాజన్న దొర అంటే ప్రాణం పెట్టే ఆ గ్రామ ప్రజలు అడుగడుగునా అధిక సంఖ్యలో మహిళలు హారతులు ఇస్తూ యువత స్వాగత సుమాలను పరుస్తూ ప్రజల జేజేల నినాదాలు మధ్య ప్రచారాన్ని ప్రారంభించి నాయకులకు కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి భగవంతుని ఆశీస్సులు పొంది ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏలికలో పేద బడుగు బలహీన మైనారిటీ ఎస్సీ ఎస్టీలకు అందుతున్న సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరిస్తూ ప్రతి ఇంటికి రమారమి 1,50,000 పైబడి సంక్షేమ పథకాలు అందుతున్న వివరాలను వివరిస్తూ మరో మారు సంక్షేమ పథకాలు మరింత పక్కాగా ప్రజలకు అందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని నమ్మబలుకుతూ వారి ఆశీర్వాదాన్ని పొందుతూ ముందుకు పోవడం కనిపించింది. అమ్మఒడి వైయస్సార్ చేయూత జగనన్న విద్యా దేవన వసతి కల్పన నాడు నేడు ప్రగతి పనులు విద్యా వైద్య రంగాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇచ్చిన భరోసా డ్వాక్రా అక్కచెల్లెళ్లకు సున్నా వడ్డీకే రుణాలు



రుణాలు అందజేత తదితర సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ అవ్వ తాతలకు పింఛన్లు ఇంటికి ఇచ్చిన నేపథ్యాన్ని తట్టి చెబుతూ వాలంటీర్ల వ్యవస్థను అమల్లోకి తీసుకొని రావడం మూలంగా ప్రతి గ్రామంలో సేవలు అన్ని ఇంటి వద్దకే అందుతున్నాయని ఈ ప్రక్రియ దేశంలోనే వినూత్నంగా జగన్మోహన్ రెడ్డి చేపట్టిందని ఈసారి జగన్మోహన్ రెడ్డికి అధికారం దక్కకపోతే సేవలు అన్ని నిలిచే ప్రమాదం లేకపోలేదని విపక్షాలు కోటముగా ఏర్పడి ప్రజల మనోభావాలను ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని భరోమారు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానికంగా వేల కోట్లు రూపాయలు వెచ్చించి నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బదులున్నాయి ముందుకుపోయినట్లు మరోమారు అధికారంలోకి ప్రజలు అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింతగా కృషిచేసి సదా మీ మనిషిని మీ సేవకుడనై ఉంటానని ఆత్మీయ పలుకులు పలకడంతో ప్రజల నుండి ఆదరణ లభించింది. ప్రచార కార్యక్రమంలో సాలూరు మండల వైఎస్ఆర్పి నాయకులు రెడ్డి సురేష్ దండి శ్రీను మోహన్ కే త్రినాథ్ నాయుడు అధిక సంఖ్యలో కార్యకర్తలు శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య పార్వతీపురం

# నేటి నుంచి అగ్ని గంగమ్మ జాతర



**పార్వతీపురం రూరల్, మార్చి 23, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామమైన బందుగాం బ్లాక్ నిలబడి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీ అగ్ని గంగమ్మ జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి మూడు రోజులు పాటు జరగనున్నాయి. పిలిస్తే పలికే ఇలావేల్పుగా నీలా వాడి అగ్నిగంగా అమ్మవారికి ప్రత్యేక గుర్తింపు. ఇరు రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరుగుతాయి. ఒరిస్సా రాష్ట్రంలో వెలుస్తున్నప్పటికీ ఈ అగ్నిగంగ అమ్మవారి నీ దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆంధ్ర రాష్ట్రం నుంచి భక్తులు తరలి వెళ్తుంటారు. ఎందుకు సంబంధించి ఇప్పటికే ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయగా, జాతర సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. ఆదివారం నుంచి మూడు రోజులు పాటు అమ్మవారి ఘటాలను ఊరేగించి, మంగళవారం మల్లెలు తొక్కడం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా నీలావడి గ్రామం విద్యుత్ దీపాలతో శోభయమానంగా తీర్చిదిద్దారు. ప్రతి ఏడది లక్షల మంది భక్తజనం అమ్మ వారిని దర్శించుకొని వారి వారి మొక్కులను తీర్చుకుంటారు. ప్రధానంగా ఈ జాతరలో ఒరిస్సా రాష్ట్రం తో పాటు మన రాష్ట్రానికి చెందిన మారుమూల గ్రా మాల ప్రజల సైతం తరలి వెళ్తుంటారు. అగ్ని గంగమ్మ జాతరకు ప్రత్యేక గుర్తింపు ఉండడం ఈ యాత్రకు వస్తానని ప్రార్థిస్తే తప్పక అమ్మవారిని దర్శించు కోవాలన్నది ఆచారంగా వస్తుంది. ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ అంచనాలు వేస్తుంది.

### భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా

# సాలూరులో రక్తదాన శిబిరం



**సాలూరు, మార్చి 23, మేజర్‌న్యూస్:** సాలూరు పట్టణంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మీకే మేము వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ కళ్యాణ మండపంలో శనివారం ఉదయం రక్తదాన శిబిరాన్ని డాక్టర్ అప్పలనాయుడు ప్రారంభించారు ఈ సందర్భంగా అధ్యక్షులు దిలీప్ మాట్లాడుతూ రక్తదానము చేయండి ఒకరి ప్రాణాలను కాపాడాలని అన్నారు సంస్థ ఆధ్వర్యంలో రక్త నిధి సేకరించి సాలూరు సిహెచ్ బ్లడ్ బ్యాంకు అందజేస్తామని అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఉచితముగా రక్తము అందజేస్తామని అన్నారు మహిళలు ప్రసూతి సమయంలో రక్తము అవసరమైతే బ్లడ్ బ్యాంకు ద్వారా ఉత్తముగా అందజేస్తామని తెలిపారు సమస్త ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు ఉచిత కంటి ఆపరేషన్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు దిలీపు సేవలను సాలూరు సీఐ వాసు నాయుడు డాక్టర్ బంకర్ అప్పలనాయుడు డాక్టర్ పెంట శ్రీనివాసరావు అభినందించారు ఈ కార్యక్రమానికి సమస్త సభ్యులు ఈశ్వరమ్మ మనోజ్ సూర్య చంద్రశేఖర్ భార్గవ్ ఉమ పాల్గొన్నారు.

## 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



నర్సీపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ : నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలంలోని రాచపల్లి పంచాయతీకి చెందిన కొత్తపాలెం గ్రామం నుండి 30 కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కొత్తపాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి నూకరాజు, మాకిరెడ్డి ఎర్రి నాయుడు, పోలిరెడ్డి గంగబాబు, బొంతి లక్ష్మి, మాకిరెడ్డి సాయి, రొంగల రామలక్ష్మి కుటుంబాలతో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ని గద్దె దించాలని, ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో భారీ చేరికలతో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ ప్రజా బలంతో దూసుకుపోతుందన్నారు. పార్టీలో చేరిన వారంతా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపాత్రుడు, జమీందార్, అల్లు నాయుడు, కిషోర్, అడిగర్ల శ్రీను, గిరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అలసిన పేద ప్రజల బ్రతుకుల అభివృద్ధికి అండగా నిలిచిన సి.ఎం.జగన్

### ఎన్నికల ప్రచారంలో అవంతి
### అవంతి ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



పద్మనాభం, మార్చి23,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో పేదప్రజల బ్రతుకుల అభివృద్ధికి సి.ఎం.జగన్ అండగా నిలిచారని భీమిలి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎంపీపీ రాంబాబు, వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో బాందేవుపురం, విలాసఖానపాలెం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అమలు చేసిన పలు సంక్షేమ పథకాల వల్ల నిరుపేదల బ్రతుకలలో వెలుగులు నిండాయని ఆయన అన్నారు.అయితే అంతకు ముందు నాయకులు, కార్యకర్తలు ప్రతి వీదిలో తిరుగుతూ తమ ఎమ్మెల్యే అభ్యర్థి అవంతిని, ఎం.పి. అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్.చైర్మన్ గిరిబాబు, సర్పంచలు సత్యవతి, మురళీరాజు, ఎంపీటీసీ బోని సిమ్మప్ప, నాయకులు సన్యాసినాయుడు, చైతన్య, ముత్యాలనాయుడు, మరగడ అప్పారావు, బంగారప్పడు, ఆదిబాబు, శివ, ఎర్రిబాబు పాల్గొన్నారు

## అష్టలక్ష్మి సామూహిక కుంకుమార్చనలు



భీమునిపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ : స్థానిక కృష్ణా కాలనీ కొండపై గల శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా శనివారం ఉదయం 09.30గంటలకు డి.వీర వెంకట సత్య కుమార్ విశ్వేశ్వర వర్మ, లావణ్య దంపతుల ధన సహాయంతో అష్టలక్ష్మి సామూహిక కుంకుమార్చనలు ప్రధాన అర్చకులు జి. అప్పలచార్యులు ఆధ్వర్యంలో జరిగింది. సాయంత్రం తులాభారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గాడు అప్పలనాయుడు, శ్రీమతి గాడు చిన్ని కుమారీలక్ష్మి, ఎ.నాగరాజు, రేలంగి వెంకట అప్పల నారస య్య, చందు, ఎం. సత్యానందం, కె.ముత్యాలరావు, కె. సన్నిబాబు, ఎం. శంకర్, ఎ. శ్రీను, గాడుఆనంద్, కె. అప్పన్న, హెచ్ . హరి తదితరులు పాలుగోన్నారు

# అంతర్ జిల్లా దాడులు నిర్వహించిన సెబ్

### 5,400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం
### 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం



అనకాపల్లి మార్చి 23, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయ భాస్కర్, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ జయసింహ్ చౌదరిలకు రాబడిన ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డి.శైలజ రాణి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పాయకరావుపేట సెబ్ స్టేషన్ పరిధి ఒక కేసులో పాయకరావుపేట మండలం పాల్మన్ పేట, ఈదటం గ్రామ సమీపంలో అక్రమ నాటు సారా తయారీకి ఉపయోగపడే బెల్లం పులుపు 1000 లీటర్లు, అలాగే కాకినాడ జిల్లా, తుని సెబ్ స్టేషన్ పరిధి 3 కేసుల్లో తుని మండలం, వేమవరం గ్రామ సమీపంలో 1800 లీటర్లు, పంపడిపేట గ్రామ సమీపంలో 1400 మీటర్లు, 20 లీటర్ల నాటుసారా, ఎర్రయ్య పేట గ్రామ సమీపంలో 1200 లీటర్ల బెల్లం పులుపు, 30 లీటర్ల నాటుసారా మొత్తం 5,400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి, 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్న అంతర్ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అధికారులు మాట్లాడుతూ నాటుసారా నిర్మూలించేందుకు దాడులు నిర్వహిస్తామన్నారు. నాటు సారా తయారీ, అమ్మకం, అక్రమ రవాణా కు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల వలన గ్రామాలకు చెడ్డ పేరు వస్తుందని, శాంతిభద్రత సమస్యలు ఏర్పడుతుందని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలు పాల్పడితే సమాచారం తెలియజేయాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ దాడులలో అనకాపల్లి ఏ.ఈ.ఎస్ డి.శైలజ రాణి, ఏ.ఈ.ఎస్ ఏ.ఎస్.దొర, అనకాపల్లి జిల్లా డి.టి.ఎఫ్ ఇన్స్పెక్టర్ షేక్ మీరా సాహెబ్, పాయకరావుపేట సెబ్ స్టేషన్ ఎస్సై పి.జాన్ ప్రసాద్, ఎలమంచిలి సెబ్ స్టేషన్ ఎస్సై ఏ.శ్రావణ్ కుమార్, కాకినాడ జిల్లా తుని సెబ్ స్టేషన్ ఎస్సై పి.చిట్టిబాబు, కాకినాడ జిల్లా, డి.టి.ఎఫ్ ఎస్సై షేక్ అలీ, ఇంటెలిజెన్స్ వింగ్ తదితర అధికారులు, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు

## భౌతిక శాస్త్రం పరీక్షకు 97.78% విద్యార్థులు హాజరు

### జిల్లా విద్యా శాఖాధికారిణి వెంకట లక్ష్మమ్మ



అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శనివారం భౌతిక శాస్త్రం పరీక్ష నిర్వహించామని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం వెంకట లక్ష్మమ్మ తెలిపారు. జిల్లాలోని పరీక్షలు 108 పరిక్షా కేంద్రాలలో రెగ్యులర్ గా 21258 మందికి గాను 21139 మంది హాజరైయ్యారని, 119 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. ప్రయివేటుగా 1617 మందికి గాను 1229 మంది హాజరైయ్యారని, 388 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. మొత్తం 22875 మందికి గాను 22368 మంది హాజరైయ్యారని, 507 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. 97.78% విద్యార్థులు హాజరైయ్యారని, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (స్కూలు ఎడ్యుకేషన్) విశాఖపట్టణం వారు 4 పరిక్షాకేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి వారు 4 పరిక్షాకేంద్రాలను, 8 స్క్వాడ్ బృందాలు 30 పరిక్షా కేంద్రాల ను తనిఖీ చేయడమైనదన్నారు. పరీక్షలలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణములో జరిగినట్లు విద్యాశాఖాధికారిణి ఎం. వెంకట లక్ష్మమ్మ తెలియజేసారు

### జిల్లాలో ప్రశాంతంగా
## ఓపెన్ స్కూల్ పరీక్షలు
### - డీఈఓ వెంకట లక్ష్మమ్మ

అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: జిల్లాలో శనివారం నిర్వహించిన ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఎం వెంకట లక్ష్మమ్మ తెలిపారు ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఇంటర్ 11 సెంటర్ లలో మొత్తం 1768 గాను, 1562 మంది హాజరు కాగా 206 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. ఎస్ ఎస్ సీ 5 సెంటర్లో మొత్తం 703 గాను 628 మంది హాజరు కాగా 75 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిణి వారు 4 పరిక్షాకేంద్రాలను, 8 తనిఖీ బృందాలు 16 కేంద్రాలను తనిఖీ చేయడమైనదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠములో భౌతిక శాస్త్రం పరీక్ష, పౌర శాస్త్రం సబ్జెక్ట్ పరీక్షలు నిర్వహించ డమైనదన్నారు. ఎస్ ఎస్ సీ శాస్త్ర సాంకేతిక శాస్త్రం పరీక్ష నిర్వహించడమైనది అని, పరీక్ష ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు లేకుండా జరిగినవి అని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం. వెంకట లక్ష్మమ్మ తెలియజేశారు

## భీమిలి అసెంబ్లీ టికెట్ సందీప్ కే ఇవ్వాలి

### మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు



ఆనందపురం మార్చి 23 మేజర్ న్యూస్:భీమిలి నియోజకవర్గం లో కూటమిలో భాగంగా అసెంబ్లీ అభ్యర్థి టికెట్ను జనసేన ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్లకు కేటాయించాలని ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు డిమాండ్ చేశారు. భీమిలి నియోజకవర్గం పరిధిలో పలు సవాల్ను ఎదుర్కొని వైసీపీ నాయకులు ప్రశ్నలకు దీటుగా సమాధానం చెప్పిన ఏకైక నాయకుడని అలాంటి యువకుడు కు టికెట్ కేటాయించినట్లయితే భీమిలి నియోజకవర్గం లో ఉన్న సమస్యలను తన గొంతుతో అసెంబ్లీలో గళం వినిపిస్తారని , ప్రత్యర్థి ఎవరైనా సరే సందీప్ ముందు ఓటమి అంగీకరించిన తప్పదని ప్రజాబలం జనసేన వైపు ఉందని అందువల్ల తప్పనిసరిగా భీమిలి టిక్కెట్ జనసేన కేటాయించాలని అప్పలరాజు డిమాండ్ చేశారు.

### ప్రశాంత ఎన్నికలకై
## పలు గ్రామాల్లో పోలీసు కవాతు



యస్ రాయవరం,మార్చి 23 మేజర్న్యూస్ మండలంలో ఎమ్మెల్యే, ఎంపి సా ధనాలకు జరుగనున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా పలు గ్రామాలలో పో లీసు కవాతు నిర్వహించారు. శనివారం ఉదయం నక్కపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ అప్పన్న నేతృత్వంలో, యస్ ఐ విభీషణరావు, పారామిలటరీ బలగాలతో యస్ రాయవరం, సైతారుపేట, సర్వసిద్ధి, జంగులూరు వెలంపాలెం గ్రామాలలో కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో గ్రామాలలో ఎటువంటి అరాచకత్వానికి పాల్పడినా కఠిన చర్యలు తప్పవని సిఐ అప్పన్న హెచ్చరించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతి యుతంగా జరిగేం దుకు గ్రామస్థులు సహకరించాలని సూచించారు.ఎన్నికల్లో డబ్బు మద్యం,నజరానాల పంపిణీపై ఎన్నికల కమీషన్ సూచనల మేరకు చర్యలు తప్పవన్నారు.

## చెడ్డి గ్యాంగ్ హల్చల్తో భయాందోళనలో గ్రామప్రజలు

ఆనందపురం , మార్చి 23 మేజర్ న్యూస్ మండలంలోని మచ్చవానీపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి చెడ్డి గ్యాంగ్ హల్చల్ చేశారు. మచ్చవానిపాలెంలో రాత్రి 11 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులుగ్రామంలోకి ప్రవేశించి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు సమాచారం అందుకున్న పోలీసులు సుమారు నాలుగు వాహనాల్లో పటిష్ట బందోబస్తు చేరుకునేసరికి మాయం అయిపోయారు ఇటీవల చెడ్డి గ్యాంగ్ హైదరాబాద్ నుంచి విశాఖకు వచ్చినట్లు సమాచారం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు పేర్కొన్నారు. ఈ గ్యాంగ్ ఏ టైం లో ఎలా వస్తారు ఎవ్వరికి అంతు పట్టట్లేదు రాత్రి ప్రజలు నిద్రపోకుండా కాపలా కాసే పరిస్థితి ఏర్పడిందిరాత్రి వేళలో గస్తీ ఏర్పాటు చేసి చెడ్డి గ్యాంగ్ సభ్యులను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# పట్టణ పురవీధుల్లో శ్రీవారి గరుడోత్సవం, వాహన సేవ ఊరేగింపులు



అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: అనకాపల్లి దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణ మహోత్సవ భాగంగా శనివారం స్వామివారికి గరుడోత్సవం, వాహన సేవ ఊరేగింపులు నిరవహించారు. ఆలయం నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా ప్రయాణించి ఆలయాన్ని చేరుకుంటుంది. శ్రీ వెంకటేశ్వర భక్తి బంధ సమర్పించిన గజ మాలను





స్వామివారికి అలంకరణ చేశారు. ఈ ఊరేగింపులో అన్నమాచార్య వాగ్గేయ వరదయ్య బృంద సభ్యులచే సంకీర్తనలు కోలాటము, కాగడాలు చిడతలు, తప్పెడు గుళ్ళు, గోవింద నామ సంకీర్తన స్వరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయంఈవో టి రాజ సులోచన, ఆలయ అర్చకులు పులఖండం విజయ్ బాబు, పులఖండం గిరిబాబు, ప్రసాదబాబు, రాజేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కోడ్ కూసిన, దర్శన మిస్తున్న

# అధికార పార్టీ చిహ్నాలు




పాడేరు, మార్చి 23,మేజర్ న్యూస్,రాష్ట్రంలో ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్న అధికార వైసిపి పార్టీ , రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిహ్నాలు మాత్రం దర్శన మిస్తునే వున్నారు. ఎన్నికల నియమావళి అమలుకు అధికారులు పూర్తి స్థాయిలో నేటికీ అమలు చేయక, మినవేషాలు వేస్తున్నారు. అల్లూరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు – నేడు నిధులు మంజూరు చేసి కళాశాలలో మౌళిక సదుపాయాలు కల్పించారు. నాడు – నేడు నిధులు కొరకు ఏర్పాటు చేసిన హోర్డింగ్ బోర్డులను ఎన్నికల నియమావళిలో తొలగించకుండా వదలి పెట్టారు. కళాశాలలో పది పరీక్షలు జరుగుతున్నాయి. ప్రతి దినం ఉన్నతాధికారులు పరీక్ష కేంద్రాలలో పర్యవేక్షిస్తున్న, అక్కడ దర్శన మిస్తున్న అధికార పార్టీ బోర్డులు మాత్రం తొలగించటానికి చిత్తశద్ధి చూపించలేదు. పరీక్ష కేంద్రాలు వద్ద ఎన్నికల కోడ్ అమల్లో వుందా, లేదా ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తక్షణమే అల్లూరి జిల్లా ఎన్నికల అధికారులు స్పందించి ఎన్నికలు నియమావళి పక్కగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## అటవీ ఉత్పత్తులకు

# గిట్టిబాటు ధరలు కల్పించాలి



పాడేరు మార్చి 23,మేజర్ న్యూస్బీగిరిజన ప్రాంతంలో పండించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించాలని అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు డిమాండ్ చేశారు. గిరిజనులు పండించే ఆర్గానిక్ పసుపు, చింతపండు అటవీ ఉత్పత్తులు కొండ చీపురు, అడ్డ ఆకులకు కనీస మద్దతు ధరలు కల్పించక, తీవ్రంగా రైతులు నష్టపోతున్నరన్నరు. గిరిజన ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో వారాంతపు సంతల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలన్నారు. జి సిసి అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక, వారపు సంతల్లో మైదాన ప్రాంత దళారీలు, వర్తకులు మోసాలు బారిన పండించిన ధరకు కనీస మద్దతు ధరలు అమ్ముకొలేక మోసాలు జరుగుతుందన్నారు. గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధరను ప్రకటించి, వారపు సంతల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, దళారీలు నుంచి రక్షణ కల్పించి, చింతపండు కిలో 50 రూపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## టెలి కమ్యూనికేషన్ సలహా మండలి

# సభ్యులుగా సల్ల రామకృష్ణ నియామకం



పాడేరు, మార్చి 23,మేజర్ న్యూస్ :కేంద్ర టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా పాడేరు ప్రాంతానికి చెందిన బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణను నియమించినట్లు,టెలి కమ్యూనికేషన్ కేంద్ర డైరెక్టర్ దినేష్ చంద్ర ఉత్తర్వులను జారీ చేశారు. ఆయన బిజెపి పార్టీలో దశాబ్ద కాలంగా తన సేవలను అందిస్తూ వస్తున్నారు. పార్టీలో అంకిత భావంతో కృషి చేస్తుండడంతోఆయనకు భారత టెలీ కమ్యూనికషన్స్ సలహా సభ్యులుగా నియమించడం పట్ల , దేశ ప్రధాని నరేంద్ర మోదీకి పార్టీ అధిష్టానానికి,కృతజ్ఞతలు తెలిపారు. రామకృష్ణ కు స్థానిక బిజెపి నాయకులు రాజా రావు, ఉమా మహేశ్వర రావు, పార్వతమ్మ, పరశురామరాజు, శాంత కుమారి, కృష్ణ రావు, రవికుమార్, వేమన్న, మత్స్య కొండ బాబు, గోపాల పాత్రుడు, తదితరులు అభినందనలు తెలిపారు

## గంభీరం పంచాయతీ

# కాలనీలో,మంచినీటికి కటకట



ఆనందపురం మార్చి 23 మేజర్ న్యూస్ఇంటింటికి వీధి కొళాయిలు రావడం కోసమై బోర్లు వేసి మూడేళ్లు గడిచిన ఇప్పటివరకు వాటి పనులు గాని నీరు గాని కనిపించిన వైనం విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో గంభీరం పంచాయితీ కాలింగుళ కాలనీలో చోటు చేసుకుంది ప్రస్తుత వైస్ ఎంపీపీ బొట్ట రామకృష్ణ ధనలక్ష్మి మూడేళ్ల క్రితం స్థానిక నాయకులు బోర్లు వేయించి మీ కాలనీకి నీటి సమస్య లేకుండా చేస్తామని ఆనాడు హడావిడిగా బోరు వేసి దాని పక్కనే ఒక ట్యాంక్ నిర్మానించి దీని నుంచి ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కలిగే విధంగా చేకూరుస్తానని చెప్పి ఏళ్ళు గడుస్తున్నా కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని, పంచాయతీలో సుమారు కోటి, 50 లక్షల రూపాయలు నిధులు ఉన్న స్థానిక సర్పంచ్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు వాటిని ఖర్చు చేయకపోవడం వలన, తమ కాలనికి వాటర్ సప్లై కాలేదని ప్రజలు వాపోతున్నారు

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో

# దేశవ్యాప్త జర్నలిస్ట్ కోరికల దినం



**పాయకరావుపేట మార్చి 23 మేజర్ న్యూస్**

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్త జర్నలిస్టు కోరికల దినం పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యల పై తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.చంద్రరావు, పాయకరావుపేట ప్రెస్ క్లబ్ సెక్రటరీ డి.శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు లోవ రాజు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కె.రానా,పల్లా ప్రసాద్, సత్యనారాయణ, అక్కిరెడ్డి నాగేశ్వరావు,రమణ,చంద్రశేఖర్, నాగార్జున, రాము, కొవిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డైరీ పాడి

# రైతులకు ఉచిత పశు వైద్య శిబిరం



అచ్చుతాపురం మార్చి 23 మేజర్ న్యూస్..అచ్యుతాపురం మండలం భోగాపురం గ్రామం హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు ఆ గ్రామంలో %జవ్వతీఱఅఖతీఎ ఝఎజూ% రైతులు అందరితో మాట్లాడి ఈ హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి ఉచితంగా మందులు అందజేశారుహెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు అంతేకాకుండా ఈరోజు ఆ గ్రామంలో లో హెరిటేజ్ డైరీ డాక్టర్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా పాడి 30 పశువులకు డి వార్మింగ్ చేయబడును పాడి రైతు చేయడం జరిగింది అందరితో మాట్లాడి పాడి రైతులు కష్టాలను తెలుసుకున్నారు హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. వెటినేరీ అసిస్టెంట్ సిహెచ్ రాము అర్ రమణ డి.శ్రీను పి సంజీవరావు కె. వెంకట్రావు డి. సన్యాసిరావు పి సతీష్ మొదలైన పాడి రైతులు పాల్గొన్నారు

## ఏఐటియుసీ జిల్లా

# కార్యదర్శిగా అప్పలరాజు ఎన్నిక



నర్సీపట్నం, మార్చి 23, మేజర్ న్యూస్ : నర్సీపట్నం ప్రాంతానికి చెందిన ఎం అప్పలరాజును ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శనివారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ప్రథమ మహాసభ స్థానిక రోటరీ హాల్లో నిర్వహించారు. జిల్లా నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అప్పలరాజు నర్సీపట్నంలో మాట్లాడుతూ, జిల్లా గౌరవ అధ్యక్షులుగా వై యన్ భద్రం, అధ్యక్షులుగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రాజాన దొరబాబులును ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఏఐటియుసీ ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు ప్రకటించారని అప్పలరాజు. విలేకరులకు తెలిపారు

## తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావలి నదితీరమున వేంచే సి ఉన్నప్రముఖ పుణ్యక్షేత్రం, కలియుగ ప్రత్యక్షదైవం, ఉత్త రాంధ్రలో చినతిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వ రస్వామి, ఆలయంలో శనివా రం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవా ర్లకు ప్రత్యేక పూజలు జరిపా రు. ముందుగా శ్రీస్వామి వారికి తలనీలాలు సమర్పిం చి తదుపరి పవిత్ర నాగావళి నదిలో స్నానమాచరించి శ్రీస్వామివారికి అభిషేకములు పూజలు నిర్వహించారు. ఆల య ప్రధాన అర్చకులు ఆధ్వ ర్యంలో వి వి అప్పలాచార్యు లు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. శ్రీస్వామివారి దర్శ నంకి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మమును ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో దేవస్థానం గంట శ్రీధర్ నాయుడు, పెడార పు పోలిరాజు, ఆలయ కమిటీ సభ్యులు వడ్డి మహేశ్వరరావు (మహేష్) తదితరులు పాల్గొ న్నారు

## రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి. ద్వారా ముందస్తు అనుమతి తప్పనిసరి



విజయనగరంబ్యూరో, మార్చి 23:(మేజర్ న్యూస్):ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్ధులు టి.వి.ఛానళ్లు, స్థానిక కేబుల్ టి.వి.నెట్‌వర్క్‌లు, ఆడియో విజువల్ ప్రచారం కోసం జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్, మోనిటరింగ్ కమిటీ నుంచి ముందస్తుగా అనుమతి పొందాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సార్వత్రిక ఎన్నికల కోసం ఏర్పాటైన జిల్లా స్థాయి మీడియా ధ్రువీకరణ, పర్యవేక్షణ కమిటీ సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. యీ సందర్భంగా మాట్లాడుతూ ఆడియో విజువల్ ప్రకటనలతో పాటు, మొబైల్ ఫోన్లకు పంపించే బల్క్ ఎస్.ఎం.ఎస్.లు, వాయిస్ సందేశాలు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే ఎల్.ఇ.డి. స్క్రీన్లలో, వీడియో పబ్లిసిటీ వ్యాన్‌లలో ప్రదర్శించే ప్రచార చిత్రాలకు కూడా జిల్లా స్థాయి కమిటీ అనుమతి తప్పనిసరిగా పొందాల్సి వుంటుందన్నారు. ఆయా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, ఎల్.ఇ.డి. స్క్రీన్‌ల ద్వారా ఆయా ప్రకటనలు ప్రసారం చేసేందుకు సమాచార పౌరసంబంధాల శాఖ ధరలు నిర్ణయించిందని, ఆ మేరకు ఆయా ప్రసార, ప్రచార సాధనాల్లో ప్రకటనల ప్రసారానికి చేసిన వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. అభ్యర్ధులు లేదా పార్టీలు సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసిన 48 గంటల్లో వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దినపత్రికల్లో జారీచేసే ప్రకటనలకు కూడా ధరలను నిర్ణయించడం జరిగిందని, ఆయా పత్రికలు సాధారణ సమయాల్లో ప్రకటనల ప్రచురణకు వసూలుచేసే ఛార్జీలను పరిగణనలోకి తీసుకొని యీ ధరలను నిర్ణయించడం జరిగిందన్నారు. టి.వి.ఛానళ్లు, కేబుల్ టివి నెట్‌వర్కులలో ప్రకటనల జారీకోసం జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి నుంచి ఆయా ప్రకటనలకు దరఖాస్తు చేస్తూ రెండు ప్రతుల్లో ఎలక్ట్రానిక్ రూపంలో(పెన్ డ్రైవ్) ప్రకటన కాపీని అందజేయాలన్నారు.

# నీతివంతమైన పాలన కోసం వైసీపీని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలి

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం టౌన్, మార్చి 23, మేజర్ న్యూస్ :నిజమైన, నీతివంతమైన పాలన అందించిన వైసీపీకి మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు దాసన్నపేట నవాబు పేట ప్రాంతం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ ప్రాంతానికి చేరుకున్న ఆయనకు ప్రజలు అఖండ స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందించారు. మహిళలు హారతులు పట్టి విజయ తిలకాలను దిద్దారు. అభివృద్ధి ప్రదాతకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. డప్పు వాయిద్యాలతో కోలగట్లకు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా జననీరాజనం పలికారు. వృద్ధుల సైతం ఇంటి బయటకు వచ్చి కోలగట్లను ఆప్యాయంగా పలకరిస్తూ అభినందనలు తెలిపారు. డివిజన్ ప్రజలు అధిక శాతం కోలగట్లకే ఓట్లు వేస్తామని ప్రతిజ్ఞ బూనారు. దీంతో అక్కడ సందడి వాతావరణం ఏర్పడింది. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము అందించిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని కోలగట్ల సవివరంగా వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రాంతంలో పర్యటిస్తున్న తరుణంలో ఐదేళ్లపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పరంగా తాము చేపట్టిన చర్యలు గూర్చి వివరిస్తుంటే ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్న తమకు వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసిన వైనం గుర్తుచేసుకొని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజల కనీస అవసరాలను తీర్చడం ఒక బాధ్యతగా తీసుకున్నామన్నారు. అందువల్లనే నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి చూసి ప్రజలు మరోసారి



ఆశీర్వదించాలని కోరారు. ప్రజలను మభ్య పెట్టే విధంగా ప్రతిపక్షం లేనిపోని అవాస్తవాలను మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే విజ్ఞులైన ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్నారన్నారు. నగరంలో 11 వాటర్ ట్యాంకులు నిర్మించి అన్ని ప్రాంతాలకు దాహార్తిని తీర్చగలిగామన్నారు. మాట తప్పని మడతిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల రూపంలో ఇచ్చిన వాగ్దానాలని అమలు చేసారని కొనియాడారు. ఆయన అందిస్తున్న సంక్షేమంతో ఆర్థికంగా నిలదొక్కుకుంటూ మౌలిక సదుపాయాలు వినియోగించుకుంటూ ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరొకసారి అవకాశం ఇచ్చినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, బోద సింగి ఈశ్వరరావు, కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, గాదం మురళి, ఆల్తి సత్యకుమారి, మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, వైసిపి నాయకులు కేపీ రాజు, కోరాడ రాజు, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కాపుల బలాన్ని చూపిస్తాం

## కూటమి అభ్యర్ధిని ఓడిస్తాం



విజయనగరం టౌన్, మార్చి 23, మేజర్ న్యూస్:తూర్పు కాపులమంతా మేల్కొన్నామని... సంఘిటితమయ్యమని... తూర్పు కాపుల బలాన్ని చూపిస్తామని... తూర్పు కాపులకు అన్యాయం చెయ్యాలని చూసే పార్టీలకు తగిన బుద్ధి చెబుతామంటూ తూర్పు కాపు సామాజిక వేదిక సంఘ నాయకులు కూటమి పార్టీలకు హెచ్చరించారు. తూర్పు కాపు సామాజిక వేదిక భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు కాపు సామాజిక వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మజ్జి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి అంబల్ల అప్పలనాయుడు,జిల్లా అధ్యక్షులు రొంగలి రామారావులు మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని ఎల్లప్పుడూ రాజకీయంగా, వ్యాపార పరంగా పరంగా కమ్మ, రెడ్డి ఈ రెండు కులాల వారే పాలించాలా, మిగిలిన కులాల వారు పాలించేందుకు అర్హులు కాదాని ప్రశ్నించారు. తూర్పు కాపు సామాజిక వర్గం ఎప్పుడూ అనగదొక్కబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ఎంపీ, దివంగత నేత కొండపల్లి పైడితల్లి నాయుడు,మాజీ మంత్రులు పతివాడ నారాయణస్వామి నాయుడు, పడాల అరుణ, మాజీ ఎమ్మెల్యే మీసాల గీత వంటి తూర్పు కాపు సామాజిక నేతలను చంద్రబాబుచే అణచివేయబడ్డారని ఈ సందర్భంగా తెలిపారు. అధికార పార్టీ తూర్పు కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యతిస్తున్నప్పటికీ టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీలు తూర్పు కాపులకు సీట్లు కేటాయించేందుకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని నిలదీశారు. ఉత్తరాంధ్రలో చెప్పుకోదగ్గ తూర్పు సామాజిక వర్గ నేతలలో ప్రధాన నాయకుడైన కిమిడి కళా వెంకట్రావుకు ఇప్పటివరకు టిడిపి సీటు కేటాయించకుండా ఎందుకు సందిగ్ధంలో ఉందని ప్రశ్నించారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన చంద్రబాబుకు దమ్ముంటే జగన్మోహన్ రెడ్డి పై పులివెందులలో పోటీ చేసి గెలవాలని ఈ సందర్భంగా వారు సవాల్ చేశారు. చంద్రబాబు తన సామాజిక వర్గానికి చెందిన వారి సీట్లును భద్రంగా ఉంచుకుంటారని, తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన సీట్లు విషయంలో మాత్రం ఇతర కులాల వారిని, ఇతర ప్రాంతాల వారిని తీసుకువచ్చి నిలబెట్టి తూర్పు కాపు సామాజిక వర్గాన్ని అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తూర్పు కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న నియోజకవర్గాలలో తూర్పు కాపులకు కాకుండా వేరే సామాజిక వర్గం వారికి సీట్లు కేటాయిస్తే కూటమి అభ్యర్థులను ఓడించి తీరుతామని హెచ్చరించారు. తమ సామాజిక వర్గానికి ఏ పార్టీ వారైతే ప్రాధాన్యతనిస్తారో ఆ పార్టీ వారికి మేమంతా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఏకపక్షంగా తాము ఏ పార్టీకి కొమ్ము ఖాయమని, తూర్పు కాపులను ఏ పార్టీ గుర్తిస్తుందో ఆ పార్టీ పక్షాన నిలబడతామే తప్ప మాకు ఏ పార్టీలతో సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.తూర్పు కాపులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో మా సామాజిక వర్గాన్ని కాదని ఇతర సామాజిక వర్గాల వారిని నిలబెట్టాలని చూస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తూర్పు కాపు సామాజిక వేదిక జిల్లా కోశాధికారి తట్టికాల వెంకటరమణ, న్యాయ సలహాదారు చందక చిన్ని ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు

## నారా లోకేష్‌ను కలిసిన కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం బ్యూరో మార్చి 23(మేజర్ న్యూస్):జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం విజయవాడ లో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు హాజరయ్యారు.నారా లోకేష్ ను గజపతినగరం అభ్యర్థి శ్రీ కొండపల్లి శ్రీని వాస్ , బొబ్బిలి అభ్యర్థి బేబినాయన విజయనగరం అభ్యర్థి అధితి గజపతి రాజు పాల్గొన్నారు

## మొక్కలతో పర్యావరణానికి మేలు

విజయనగరం కలెక్టరేట్ మార్చి 23(మేజర్ న్యూస్):మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు షిణగం శివాజీ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ సూచనల మేరకు జనవిజ్ఞాన వేదిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం 38వ డివిజన్ పరిధిలో గల ఉడా ఫేస్-3 వాకర్స్ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శివాజి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత జరగాలంటే మొక్కలు నాటడం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని ఏడాది కాలం పాటు సంరక్షిస్తే అవి జీవితకాలం మనల్ని సంరక్షిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, విశ్రాంత ఎస్సైలు మోహన్ దత్త, ఆనందరావు, పార్క్ నిర్వాహకులు అచ్యుతరావు, శామ్యూల్ పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసిపి కుటుంబాలు



**గొలుగొండ, మార్చి 23, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం గుండుపాల పంచాయితీలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నుండి 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వైసీపీ నాయకులు కూండ్రపు వరప్రసాద్, కూండ్రపు రాజేంద్రప్రసాద్, మర్రి రమేష్, కామిరెడ్డి శివ, ఉప్పలపాటి అప్పారావు, మర్రి సత్తిబాబు, అల్లంపల్లి అప్పారావులను పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ ఎంపిటిసి రవివర్మ, సర్పంచులు రాంబాబు, ఆదపురెడ్డి గోపాలకృష్ణతో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# లింగంపేట ఆలయ పూజారి సస్పెండ్



**గొలుగొండ, మార్చి 23, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు నేప థ్యంలోఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి అయిన గొలుగొండ మండలం లింగంపేట నూకాలమ్మ ఆలయ పూజారి గొలుకొండ త్రిమూ ర్తులును సస్పెండ్ చేస్తున్నట్లుగా దేవాదాయ శాఖ ఈవో గంగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మేజర్ పంచాయతీ అయినా ఏఎల్ పురంలో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సమావేశంలో పాల్గనడంతో త్రిమూర్తులపై టిడిపి నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ జయరాంకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే దీంతో దేవదాయ శాఖ అధికారులు దర్యాప్తు అనంతరం శనివారం ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించి ఆ ఉత్తర్వులను పూజారి త్రిమూర్తులకు అధికారులు అందజేశారు.

# యువ సాహితీ వేత్త గౌరీ నాయుడికి ఆత్మీయ సత్కారం

**లక్కవరపుకోట, మార్చి 23, మేజర్‌న్యూస్:** లక్కవరపుకోట మండలంలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన చెందిన యువ సాహితీవేత్త, రచయిత డాక్టర్ కిలారి గౌరీ నాయుడికి విశాఖపట్నంలో ఆత్మీయ సత్కారం జరిగింది. హిందీ సాహిత్య భారతి, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో కవితా గానం చేసి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం ముగింపు సభలో హిందీ సాహిత్య భారతి ప్రతినిధి రాజశేఖర్, సృష్టి లిటరరీ క్లబ్ అధ్యక్షులు పీ.కే జయలక్ష్మి, డాక్టర్ దీప్తి, వెంకటరత్నం, నారాయణరావు రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు సత్కరించారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలలో గౌరి నాయుడు చేస్తున్న కృషిని ప్రోత్సహిస్తూ తోటి కవులు, రచయితలు, కళాకారులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ కవులకు, రచయితలకు దర్శనం, ప్రకటనం, సృజనాత్మకతతో పాటు ఆలోచన, విశ్వాసం ఉండాలని పేర్కొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీకిలోకి చేరిన 30 కుటుంబాలు



**మాకవరపాలెం, మార్చి 23, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం రాచపల్లి పంచాయతీ కొత్తపాలెం గ్రామం నుంచి మాకిరెడ్డి నూకరాజు, మాకిరెడ్డి ఏర్రినాయుడు, పోలిరెడ్డి గంగబాబు, బంతి లక్ష్మి, మాకిరెడ్డి సాయి, రొంగల రామ లక్ష్మితో పాటు మొత్తం 30 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరందరికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, టీడీపీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగుపాత్రుడు, జెమిందార్, అల్లు నాయుడు, కిషోర్, అడిగర్ల శ్రీను, గిరి రమణ పాల్గొన్నారు.

# ఖాసాపేటలో నియమావళి ఉల్లంఘించిన వాలంటీర్ను తొలగించిన ఎంపీడీఓ



**లక్కవరపుకోట, మార్చి 23, మేజర్‌న్యూస్:** మండలంలోని ఖాసాపేట సచివాలయం లో వాలంటీర్ పై వచ్చిన ఫిర్యాదు పై చర్యలు లో భాగంగా ఎన్నికల నియమావళిని ఉల్లంగించిన వాలంటీర్ను ఎంపీడీఓ రూపేష్ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు కాసాపేట సచివాలయ పరిధిలో క్లస్టర్ –6 వాలంటీర్ ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ లో వాట్సాప్ స్టేటస్ గా రాజకీయ వ్యక్తుల ఫోటోలు పెడుతూ ఆన్లైన్ ప్రచారంలో భాగం అయినందున ఇది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కావున ఈ వాలంటీర్ను తొలగించడం అయినది.అని ఎంపీడీఓ తెలిపారు ఎన్ని కల నియమావళి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, గౌరవ వేతనం అందుకుంటున్న వాలంటీర్లు అందరికీ ఎన్నికల ప్రవర్తన నియమావళి %వీజజ% వర్తిస్తుంది. అని తెలిపారు రాజకీయా నాయకుల గురించి ప్రచారం చేయడం బహిరంగంగా సభలు సమావేశాల్లో పాల్గొనడం వంటివి చేయకూడదని ఎంపీడీఓ సూచించారు.

# నాయకులు మారినా దశమారని రావికమతం?

**రావికమతం, మార్చి 23, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గం పరిధిలో ఉన్న రావికమతం మండలం దశాబ్దలుగా అభివృద్ధికి నోచుకోలేదు. 2009, 2014, ఎన్నికలలో టిడిపి తరపున కేఎస్ఎన్ రాజు, 2019లో వైఎస్ఆర్సిపి తరపున కరణం ధర్మశ్రీ ఎమ్మెల్యేలుగా పాలించినప్పటికీ మండలంలో విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, ఉపాధి రంగాలలో దశాబ్దలుగా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది. మండలంలో అధిక శాతం భూములు వర్షాధారం పైనే ఆధారపడి ఉన్నాయి. కళ్యాణపులోవ రిజర్వాయర్ ఉన్నప్పటికీ ఖరీఫ్ మాత్రమే ఆయకట్టు భూములకు సాగునీరు అందించుతుంది. కాలువలు నిర్వహణలోపంతో ఇటీవల కాలంలో చివరఆయ కట్టు భూములు కూడా సాగునీరు అందలేదు. కామునిగడ్డ మినీ జలాశయం నిర్వహణ లోపంతో మూలకు చేరింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పేరుతో పోలవరం నీరు మండలంలో ఎర్రవాయి ప్రాంతాలైన తోటకూరపాలేం, తట్టబంద పంచాయతీలకు సాగునీరు అందిస్తామని ప్రకటనలు ఇచ్చారు. నేటి వరకు ఇది కార్యరూపం దాల్చలేదు. వివిధ గ్రామాల్లో ఉన్న సాగునీటి చెరువులు ఉపాధి హామీ పథకంలో మరమ్మతులు చేస్తున్నారు ఇ పనులు కొంతవరకు రైతులకు మేలు చేస్తున్నాయి. వడ్డాది నుంచి కొత్తకోట, రావి కొంత నుంచి తోటకూర పాలెం, రావికమతం నుంచి కవ్వగుంట వరకు ఉన్న భారీ గోతులతో దర్శనమిస్తున్నాయి. ప్రయాణికులు రద్దీ ఎక్కువగా ఉన్న రావికమతం, కొత్తకోట టి.అర్జాపురం, గ్రామాలలో కనీసం బస్ షెల్టర్ కూడా లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. కొత్తకోట, రావికమతం లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. ఈ కారణంగా అత్యవసర వైద్య సహాయం మండల వాసులకు అందని ద్రాక్ష గానే మిగిలింది. ముఖ్యంగా మైదాన గిరిజన గ్రామాలైన చీమలపాడు పంచాయతీ గిరిజనులకు వైద్య సాయం కలగానే మిగిలింది. రావికమతం పిహెచ్చిని 30 పడకల ఆసుపత్రి గా స్థాయి పెంచాలన్న ప్రతిపాదన బుట్టదఖాలు అయ్యింది. కొత్తకోట, మరుపాక లలో జూనియర్ కాలేజీ లు మాత్రమే ఉన్నాయి. ఫలితంగా మహిళలు ఇంటర్మీడియట్ తో చదువుకు ఫుల్ స్టాప్ పెడుతున్నారు. రావికమతం మండల కేంద్రంలో డిగ్రీ స్థాయితోపాటు, సాంకేతిక విద్యకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాలకులను కోరినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. తట్టబంద, కొమ్మల్లపూడి లలో మినీ పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసి మండలంలోని యువకులకు మహిళలకు ఉపాధి కల్పిస్తామని రాజు, ధర్మశ్రీ లు కొంతకాలం హడావిడి చేశారు. మళ్లీ ఈ ఎన్నికల్లో కూడా రాజు, ధర్మ శ్రీ లు పోటీచేస్తున్నారు. ఎవరు గెలిచిన మళ్లీ సీన్ రిపీట్ కానున్నదా? అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# ఎస్ కోటలో ఇండిపెండెంట్‌గా గొంప పోటీ చేస్తే ఎవరికీ నష్టం

**లక్కవరపుకోట, మార్చి 23, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గం టీడీపీ పార్టీ లో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతుంది మొన్నటి వరకు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నించిన గొంప కృష్ణ కి చివరి నిమిషం లో అధిష్టానం టికెట్ లలిత కుమారికి ఇచ్చి గొంప ను నిరాశకు గురి చేయడం తో ఇండి పెండెంట్ గా పోటీ చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యం లో ఇలా రెబల్ గా పోటీ చేస్తే ఎవరికీ నష్టం అనే విషయం పై నియోజక వర్గ నాయకుల్లో చర్చ జరుగుతుంది .ఈ చర్చల్లో రెబల్ అభ్యర్థి గా అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకించి పోటీ ఛెస్తే టీడీపీ పార్టీ కి ఎంతో కొంత నష్టం జరుగుతుంది అలాగే గొంప కృష్ణ భవిష్యత్తు ఆటోమయం పడిపోతుందని హెచ్చరిస్తున్నారు ఇలాగే ఒక సారి ఇందుకూరి రఘు రాజు పోటీ చేసి ఒడి పోయారని అప్పుడు కాంగ్రెస్ గెలిచే అవకాశం వున్నా టీడీపీ అభ్యర్థి గెలిచారు అని కొన్నాళ్ళు ఆ తరువాత రఘు రాజు వెలుగులోకి రావడానికి చాలా ఏళ్ళు పట్టిందని ఇదే పరిస్థితి గొంప కృష్ణ ఎదుర్కోవల్సి వస్తుందన్నారు కొత్తగా పార్టీ లోకి వచ్చి ఎన్నో ఏళ్ళు కాలేదని ఎన్నో ఎల్ల నుంచి పార్టీని నమ్ముకుని వున్నా కోళ్ల కుటుంబాన్ని అంత సులభంగా ప్రక్కన పెట్టలేక ఎన్నో సర్వే లు చేసి మల్ల గుల్లాలు పడి లలిత కుమారికి తప్పని సరి పరిస్థితుల్లో చంద్రబాబు టికెట్ ఇచ్చారని ఆ పరిస్థితులు ఏంటో తెలుసుకునే ప్రయత్నము చేయకుండా వెనుక వున్నా కొందరు నాయకుల ప్రొత్సాహము తో రెబల్ గా పోటీ చేస్తే టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే గొంప కి ఎటువంటి గుర్తింపు ఉండదు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు గొంప కృష్ణ యువకుడు ఇంకా బోలెడు భవిష్యత్తు వుంది కనుక ఏది చేసిన ఆచి తూచి అడుగు వేస్తె మంచిది అని ఆవేశం లో నిర్ణయాలు తీసుకుంటే ఇటు టీడీపీ పార్టీ కి గొంపకృష్ణకు నష్టమే తప్ప లాభం లేదని టీడీపీ కి కంచుకోట గా పిలువబడే ఈ నియోజక వర్గం గత సారి ఒడి పోవడానికి ఈ గ్రూప్ రాజకీయాలే కారణం కనుక ఈ సారి అయినా అందరు కలిసి పని చేస్తే మంచిది అని ఒక వేళ ఇక్కడా గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అప్పుడు గొంప కి మంచి జరగవచ్చేమో అనే ఆలోచన చేయాలనీ సూచిస్తున్నారు మొండి గా వెళితే ఇప్పుడు వున్నా మంచి పేరు పోయి అందరి లో కేవలం రాజకీయా లబ్ది కోసమే ఇతను సేవ పేరుతో ప్రజల్లోకి వచ్చాడు అనే చెడ్డ పేరు పొందే అవకాశం లేక పోలేదు పార్టీ ముఖ్యం అనుకుంటే అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి పదవే ముఖ్యం అనుకుంటే పార్టీ కి వ్యతిరేకంగా వెళ్ళాలి చూడాలి గొంప ఏ నిర్ణయం తీసుకుని ముందుకు వెళతారో



17 సూర్య
# విజయనగరం

# అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటేయండి

## సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, మార్చి 23, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చారని, వైసీపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటెయ్యాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బొబ్బిలి మండల పరిధిలో గల నిమ్మలపాడు,కోయ్యకొండవలస, సిముదుగుడ్డవలస, చెల్లయ్యవలస, కేషయ్యవలస, కొత్తవలస, గ్రామాల్లో ఆయన సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన ఇంటి,ఇంటికి,వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా ఆశీర్వాదం కోరారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలకు చేసిన మంచిని వివరించారు.మళ్ళీ సంక్షేమ పాలన రావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి తనను,విజయనగరం జిల్లా ఎంపీ అభ్యర్థి శ్రీ బెల్లాన చంద్రశేఖర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ముందుగా మహిళలు ఎమ్మెల్యే నుదుట కుంకుమ తిలకం దిద్ది గ్రామంలో నికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండిక వేలంగిణి, మాజీ సర్పంచ్ చొంగళ రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ మరిపి దువ్విసాయుడు,మాజీ సర్పంచ్ తెలు గోపాల్, మాజీ ఉప సర్పంచ్ కునుకు శ్రీరాములు,రెడ్డి త్రినాథ, బొత్స శంకర్రావు,బొమ్మి త్రినాధ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, మార్చి 23, మేజర్‌న్యూస్: బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 17వ వార్డు చెందిన పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న హొంగార్డు కెంగువ మహేష్ ఆకస్మికంగా గుండెపోటు రావడంతో శు క్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం హొంగార్డు కుటుంబ సభ్యులను పరామర్శించి వాళ్లలో మనోధైర్యాన్ని నింపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనంతరం 6వ వార్డుకు చెందిన గెంబలి రజిని ఇటీవల కొన్ని రోజుల క్రితం మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈయనతో పాటు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం బ్యూరో, మార్చి 23, మేజర్‌న్యూస్: జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం విజయవాడలో జరిగింది.ఈ కార్యక్రమా ని కి తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు హాజరయ్యారు. నారా లోకేష్‌ను గజపతినగరం అభ్యర్థి శ్రీ కొండపల్లి శ్రీనివాస్, బొబ్బిలి అ భ్యర్థి బేబినాయన విజయనగరం అభ్యర్థి అధితి గజపతి రాజు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ నిలుపుదల

## విద్యుత్ వినియోగదారులకు గమనించి గలరు

బొబ్బిలి, మార్చి 23, మేజర్‌న్యూస్: బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో 33/11 కెవి బొబ్బిలి సబ్ స్టేషను(కోటిచెరువువద్ద) నుండి బొబ్బిలి పట్టణం లో 11 కెవి ఆర్టీసీ ఫీదరు , పూల్ బాగ్ ఫీడర్, మరియు టిటిడి పీడర్స్ ఆది వారం ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు నిలుపు దల చేస్తున్నట్లు ఎఇ ఆవాల అనంతరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా సబ స్టేషను మెయింటి నెన్స్ పనులు చేయుటకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అందువలన నాయుడు కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియా, గాంధీ బొమ్మ ఏరియా, వెలమవారి వీధి, పార్క్ ఏరియా, టిటిడి కళ్యాణ మండపం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాం తాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతంలోని వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ ఆవాల అనంతరావు తెలిపారు.

# ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు

## కొప్పెర్ల సచివాలయంలో అధికార సిబ్బందికి ఎంపీడీవో దిశా నిర్దేశం



పూసపాటిరేగ, మార్చి 23, మేజర్‌న్యూస్:రి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో రాధిక హెచ్చరించారు. మండలంలోని కుప్పెర్ల సచివాలయాన్ని ఎంపీడీవో రాధిక శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సచివాలయంలో రాజకీయ నాయకుల సంబంధించిన పొస్టర్లు వంటివి ఉన్నాయా లేవా అన్నదానిపై నిశ్చితంగా పరిశీలించారు. అనంతరం సచివాల య సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అధికార సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని, నిబంధ నలు అతిక్రమించి ఏ ఒక్కరు పనిచేసిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఈ సందర్భంగా వివరించారు. అంతకుముందు పూసపాటి రాగా పాత జాతీయ రహదారి పక్కన ఉంటున్న పెద్దల వద్దకు వెళ్లి ఓ పార్టీకి సంబంధించిన గుత్తులతో వినియోగిస్తున్న బకెట్లను పరిశీలించి వాటిని వినియోగించరాదు అంటూ వారికి సూచించారు. మరలా వీటిని వినియోగిస్తే చర్యలు తీసుకుం టామంటూ హెచ్చరించారు.

# ఘనంగా భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సభ



బొబ్బిలి, మార్చి 23, మేజర్‌న్యూస్: స్థానిక ఏపీ ఎన్జీవో హోంలో శనివారం పిడిఎస్ జిల్లా అధ్యక్షులు కె. సోమేష్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సురేష్ గారు మాట్లాడుతూ నేటికీ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ఉరి తీయబడి 93 సంవత్సరాలు అవుతున్నా ఈనాటికి కూడా వాళ్ళను స్మరించుకుంటు న్నామంటే వాళ్లు చేసిన త్యాగం అలాంటిది అని కేవలం 23 సంవత్సరాల వయసులోనే ఈ దేశానికి బ్రిటిష్ వాడి నుంచి విముక్తి కావాలని ఎంతో తీవ్రమైన పోరాట దీక్షతో కృషి చేశారని అన్నారు. నేడు ఈ ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నాయని దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. ఎలక్షన్ల తరుణం దగ్గర పడటంతో నిరుద్యోగులను మభ్య పెట్టడానికి రకరకాల హామీలను ఇస్తుందని కిందటిసారి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని వాగ్దానం చేసి కేంద్రంలోకి మోదీ అధికారంలోకి వచ్చాడని అలాగే రాష్ట్రంలో సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జగన్ అధికారంలోకి వచ్చాడని నేటికి కూడా కేంద్ర, రాష్ట్ర పాలకులు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని దేశంలో ఖాళీగా ఉన్న 60 లక్షల ఉద్యోగాలను అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలను ప్రభుత్వాలు భర్తీ చేసే విధంగా యువకులు పోరాడాలని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ ఎన్జీవో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రౌతు రామ్మూర్తి నాయుడు గారు మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్రను తెలియజేశారు. అతి చిన్న వయసులోనే భగత్ సింగ్ విప్లవ భావాలను అలవర్చుకున్నాడని జలియన్ వాలాబాగ్ ఘటన చూసి చలించిపోయాడని ఎలాగైనా ఈ దేశం నుంచి బ్రిటిష్ వాడిని పారద్రోలడానికి అతి చిన్న వయసులోనే ఉరికంబం సైతం ముద్దాడాడని అతని స్ఫూర్తిని నేటి యువతరం అందిపుచ్చుకోవాలని యువతరానికి పిలుపునిచ్చారు.రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ గారు మాట్లాడుతూ ఈరోజు భగత్ సింగ్ స్ఫూర్తితో రైతులు తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్నారని అన్నారు. రైతుల డిమాండ్లు పరిష్కరించకపోగా ఈ పాలకులు వారిపై నిర్బంధాన్ని ఉపయోగిస్తున్నారని రబ్బరు బుల్లెట్లతో దాడి చేయడం వల్ల ఒక రైతు మరణించారని అన్నారు. ఢిల్లీలో పోరాడుతున్న రైతులకు విద్యార్థుల యువకులు సంఘీభావంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పిడిఎస్‌ఓ నాయకులు రాకేష్ పట్టణ కళాసి సంఘం అధ్యక్షులు బోగాది అప్పల స్వామి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల యువకులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేము సిద్ధం మా యూత్ సిద్ధం

## మండల యువజన అధ్యక్షులు పాగోటి గోవిందరావు



**నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తెలగ వలస పంచాయతీ, పారసిల్లి పంచాయతీ రెల్లివలస గ్రామాలలో వైయస్సార్సీపి మండల యువజన అధ్యక్షులు పాగోటి గోవిందరావు ఆధ్వర్యంలో యువకులను కలిసి వైయస్సార్సీపి ప్రభుత్వం అవసరాన్ని వివరిస్తూ, గత ఐదేళ్ల కాలంలో అందించిన సంక్షేమము అభివృద్ధి ఫలాలు మళ్లీ కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి అవసరమని వివరించి యువత మేము సిద్ధం మా యూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు పాగోటి గోవిందరావు, పట్టణ యువజన అధ్యక్షులు బుద్దుల రాజశేఖర్, ఎంపిటిసి పోగోటి భరద్వాజ్, యూత్ కార్యదర్శి తోట భార్గవ్,చల్ల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ఆడంగి సూరి మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రేగిడిలో 25న దత్త జ్ఞాన బోధ సభ

**రేగిడి, మార్చి 23, మేజర్‌న్యూస్:** ఈ నెల 25న పౌర్ణమి పురస్కరించుకొని రేగిడి దత్త పీఠం లో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యనారాయణ నాయుడు అధ్యక్షతన దత్త జ్ఞాన బోధ సభ జరుగుతుందని దత్త పీఠం కన్వీనర్ రుంకు శ్రీనివాసరావు మాస్టారు తెలిపారు. ఈ సందర్భంగా దత్త పాదుకా పూజ, గణపతి హెూమం ,ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఆధ్యాత్మిక వేత్తలకు సత్కారాలు, నారాయణ సేవ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి ప్రవచన కారులు ఆధ్యాత్మిక వేత్తలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరసర గ్రామాల భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక ఉన్నతిని పొంది తరించగలరని కోరారు.

# ఐదేళ్లలో అయ్యన్న చేసింది కొండంత

## వైసిపి చేసింది గోరంత



**గొలుగొండ, మార్చి 23, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ అభివృద్ధి విషయంలో అయ్యన్నకు కొండంత అయితే వైసీపీ చేసింది గోరంతని తెలుగు దేశం పార్టీ మాజీ జడ్పిటిసి చిటికెలు తారక వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏ ఎల్ పురం గ్రామంలోనే 55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం బస్సు షెల్టర్, అంగన్వాడి కేంద్రాలు, అల్లూరు పార్కు అభివృద్ధి, హైస్కూల్లో కంటైనర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వంటి అభివృద్ధి అయ్యన్నపాత్రుడు ఐదేళ్లలో చేశారని అటువంటి నాయకుడు అయ్యన్నను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే గణేష్ కి లేదన్నారు. కనీసం అల్లూరి పార్కు అభివఅద్ధి హై స్కూల్లో కంటైనర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అభివృద్ధి చేయకపోవడం నిదర్శనమని ఎద్దేవా చేశారు. శుక్రవారం గ్రామంలో వంద కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలోకి ఎమ్మెల్యే ప్రచారంలో వాస్తవం లేదని వాలంటరీ లు భయభ్రాంతులకు గురి చేసి పథకాలు వచ్చేసాయని తీసుకువెళ్లి సుమారు 54 మందికి కండువాలు వేశారన్నారు. వాస్తవానికి పాము శివ , పసుపులేటి సత్యవతి తదితరులు వాలంటీర్ల పంపించడంతో మీటింగ్ కి వెళ్ళారని కానీ వాస్తవానికి టిడిపి కార్యకర్తలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఐదేళ్లలో మూడు కిలోమీటర్ల ఆరిలోవ తారు రోడ్డు వేయలేని స్థితిలో ఉండి స్వీట్లు పంచడం తప్ప పనులు మాత్రం చేయడం చేతకాదని ఆరోపించారు. ఎంపీటీసీ రుత్తల శివరామకృష్ణ మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో రెండు సచివాలయంకు రూ.40 లక్షలు ఇస్తామని చెప్పాలని కానీ ఆ డబ్బులుతో ఏమి అభివృద్ధి చేశారో ఆ నిధులు మంజూరు అయ్యాయా, తినేసారా తెలియలేదన్నారు. అయ్యన్నపాత్రుడు 150 పడకల ఆసుపత్రి ఇచ్చారని ఒప్పుకున్నప్పటికీ కనీసం లిఫ్ట్ సౌకర్యం కూడా కల్పించలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని, టార్చ్ లైట్ సెల్ఫోను వెలుగులో ఆపరేషన్లు చేసే పరిస్థితులు ఎమ్మెల్యే ఆయామంలో వచ్చిందంటే అభివృద్ధి ఏ విధంగా ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొంప వాసు, లగుడు రమేష్ బొడ్డు జమీలు పాల్గొన్నారు.

# తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అలవాటు చేసుకోవాలి



**శ్రీకాకుళం, మార్చి 23, మేజర్‌న్యూస్:** జిల్లా జడ్జి జులై అహ్మద్ మౌలానా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశముల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా నేడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో ఉద్దానం ప్రాంతంలోని మూడు ప్రాంతాలలో కిడ్నీ వ్యాధి ప్రాథమిక దశలో నిర్ధారణకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సోంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోనూ కంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోనూ మరియు పలాసలోని బొడ్డపాడు గ్రామములోని వైద్య శిబిరాలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా జడ్జిగారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ చేసుకోవడం వారి ప్రాథమిక కర్తవ్యంలగా భావించాలని మనిషి ఆరోగ్యం గా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలము కాబట్టి మనం ఆస్తులు ఎలా సంపాదించుకొని భద్రపరచుకుంటామో అంతకంటే ఎక్కువగా ఆరోగ్యాన్ని భద్రపరుచుకోవాలని తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అనేది ప్రజలు అలవాటు చేసుకోవాలని తద్వారా ప్రాథమిక దశలోనే వ్యాధిని తెలుసుకొని మందులు వాడే అవకాశం ఉంటుందని తెలిపారు పలాస లో నెలకొల్పిన రీసెర్చ్ సెంటరు పరిశోధనలు జరిపి కిడ్నీ వ్యాధి వ్యాప్తి కి గల కారణం తెలుసుకొని త్వరలోనే ఉద్దానం ఏరియా నుంచి కిడ్నీ వ్యాధిని తరిమికొట్టి ఉద్దానంలో కిడ్నీ వ్యాధి రహితంగా తయారు చేస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు%ఐవీ% హెచ్ ఓ బొడ్డేపల్లి మీనాక్షి పలాస ఇన్చార్జి మెజిస్ట్రేట్ ప్రసన్న లత నెఫ్రాలజిస్ట్ విద్యాసాగర్ రీజినల్ మెడికల్ ఆఫీసర్ భాను ప్రకాష్ వైద్య అధికారులు మెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉద్దానంలో ప్రజలు న్యాయవాదులు తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీసు అధికారులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో మొత్తంగా 854 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా 24 మందికి కొత్తగా కిడ్నీ వ్యాధి ఉన్నట్టుగా నిర్ధారణ అయినది.

# జాతీయ స్థాయి వుషూ క్రీడాల్లో సత్తా చాటండి

### - జమ్ము అండ్ కాశ్మీర్ వెళ్తున్న బృందానికి ఘనంగా అభినందన

### -జిల్లా ఒలింపిక్ ముఖ్య సలహాదారు సుందర రావు మాస్టారు



**శ్రీకాకుళం, మార్చి 23, మేజర్‌న్యూస్:** ఈ నెల 26 నుండి 31వ తారీఖు వరుకు జమ్మూకాశ్మీర్ లో జరగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ వుషూ చాంపియన్ షిప్ పోటిల్లో శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని వెలుగెత్తి చాటండని జాతీయ స్థాయి క్రీడాలకు పయనమవుతున్న క్రీడాకారులకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు సుందర రావు మాస్టారు అన్నారు. శ్రీకాకుళంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల ) ప్రాంగణంలో శనివారం ఉదయం జాతీయ స్థాయి క్రీడాలకు పయనమవుతున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లాగా ఉన్నప్పటికి క్రీడాల్లో మాత్రం సత్తా చాటుతుందని అన్నారు. జిల్లా వుషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి వుషూ పోటీలకు శ్రీకాకుళం జిల్లా వుషూ అసోసియేషన్ తరపున 18 మంది క్రీడాకారులు ఎంపిక అవ్వడం గర్వించదగ్గ విషయమని,వుషూ క్రీడాల్లో శ్రీకాకుళం జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించడంలో ముందంజలో ఉందని అన్నారు శ్రీకాకుళం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ .జోగినాయుడు మాట్లాడుతూ వుషూ క్రీడ రాష్ట్ర, జాతీయ స్థాయిలో శ్రీకాకుళం జిల్లా ముందంజలో ఉండడానికి నిరంతరం శిక్షణ ఇస్తున్న శిక్షకులు కొమర భాస్కర రావు, రెడ్డి శివకుమార్ లకు అభినందనలు తెలుపుతూ వారికి ప్రభుత్వం తరపు నుండి క్రీడా స్థలాన్ని కేటాయిస్తే, వీరు మరింత విజయాలకు ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి వుషూ పోటిల్లో 18 మంది క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించారని జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటేందుకు తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, తప్పకుం డా వీరందరు విజయంతో తిరిగి వస్తారని ఆశభావం తెలియజేసారు. జాతీయ స్థాయి వుషూ పోటిల్లో ఎంపికైన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ వుషూ అసోసియేషన్ నుండి టీం కోచ్ గా కొమర మోహన కృష్ణ, టీం మేనేజర్‌గా రెడ్డి సాయిరాంలు వ్యవహరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వుషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింగ రావు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షులు గేదెల, ఇందిరా ప్రసాద్ , సీనియర్ జర్నలిస్ట్ లు డోల శంకరరావు, డాక్టర్ గంజి ఎజ్రా, సామాజిక సేవకులు ఎం. వెంకటేష్ వూషూ శిక్షకులు కురిటీ తారక రామ, ప్రవీణ్ మహంతి, ధనుంజయ రావు, శకుముల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



**పలాస, మార్చి 23, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న గౌత శిరీష గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జనసైనికులు స్పష్టం చేశారు ఈ సందర్భంగా గౌత శిరీష నూతన గృహములో మాజీమంత్రి గౌతు శివాజీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌత శివాజీ మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా దోపిడీ అరాచకం రాజ్యమేలుతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసే సమయం ఆసన్నమైందని ప్రజలు తమ ఓట్ల రూపంలో ఈ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పేర్కొన్నారు. అసత్య ఆరోపణలు మహిళలను కించపరిచే వ్యాఖ్యలు వైసీపీ పార్టీ విడనాడాలని హుందా అయిన రాజకీయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ సంతోష్ పండా, పలాస నియోజకవర్గం జనసేన నాయకులు కిల్లి .బాలకృష్ణ, బంగారు. కేధార్ నాథ్, మేడి శెట్టి. నరసింహామూర్తి, సవర.సుమన్, లీగల్ సెల్ పైల. చిట్టిబాబు, రాపాక. కేశవరావు, మద్దిలి. హరిక్రిష్ణ, వాడరేవు. అశోక్, దువ్వాడ. రామారావు, దువ్వాడ.వంశీ, శిష్టు.శంకర్, తెలుకల. సందీప్, వడ్డి.రిషి, కుప్పాయి. గోపాల్, రౌతు.చిరంజీవి, అట్టివాడు.వాసు, కొమర.ఈశ్వరరావు, తిరుపతి గౌడ అట్టాడ.రాజేష్, టిడిపి వార్డు ఇంచర్జీలు శ్రీనివాస్, మల్లేశ్వరరావు, చక్రధర్, చిన్న, దుర్యోధన రమేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వంలో వ్యవస్థలు విధ్వంసం.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఆరిలోవ , మార్చి 23,మేజర్ న్యూస్ :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగర పరిధిలోని చినగ దిలి వద్ద గల ఈవీఎం గోదాములను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున శనివారం తనిఖీ చేశారు. ప్రతి మూడు మాసాలకు చేసే తనిఖీలో భాగంగా గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల గల ఏవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని స్వయంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును గమనించిన ఆయన సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాల్లో ఎటువంటి లోపం ఉండరాదని, అందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, భీమిలి ఆర్.డి.ఓ ఎస్. భాస్కర్ రెడ్డి, రూరల్ మండల తహశీల్దార్ ఎం. శివన్నారాయణ. ఈవిఎం మేనేజ్ మెంట్ నోడల్ అధికారి మరియు జిల్లా సహకార అధికారి టి.ప్రవీణ, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ సుందర అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కె కె రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ ఉత్తర నియోజకవర్గం 45 వార్డ్ తాటి చెట్లపాలెం లోగల శ్రీశ్రీశ్రీ సుందర అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో45 వార్డ్ సోషల్ మీడియా ఇంచార్జ్ మాత ఈశ్వర్ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ పూజ కార్యక్రమం ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు మరియు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు స్వామివారినిదర్శించు కున్నారుఈ కార్యక్రమంలో 45 వార్డు అధ్యక్షుడు పైడి రమణ, సీనియర్ నాయకులు హరి పట్నాయక్, గణపతి, శ్యామ్,అప్పలరాజు,అనంత్,శెట్టి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ ఏజెంట్ లతో సమావేశం నిర్వహించిన - కె.కె రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ఆధ్వర్యంలో 25వార్డు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 25 వార్డ్ కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ మండల కన్వీనర్ కర్రి మురళి కృష్ణారెడ్డి, డైరెక్టర్ నూకరాజు మరియు సీనియర్ నాయకులు 25వార్డు బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బిఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేష్.

అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవస్థలను విధ్వంసం చేశారని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేష్ ఆరోపించారు. ఏఐటియుసి అనకాపల్లి జిల్లా ప్రథమ మహాసభలకు శనివారం అనకాపల్లిలో నిర్వహించారు. ఈ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు లెక్కకు మించి తప్పుడు వాగ్దానాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను విడుదల చేశాయని మా మేనిఫెస్టోలు అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. సంపదను సృష్టిస్తున్న 50 కోట్ల మంది కార్మికులను ఆదుకునే చర్యలు లేకపోతే వారిని ఇబ్బంది పెట్టే అనేక ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. దేశానికి విశ్వ గురువుగా ప్రపంచంలోనే భారత్ ను మూడవ ఆర్థిక దేశంగా తీర్చిదిద్దామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 85 కోట్ల మంది పేద ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తూ ప్రపంచంలోనే మూడవ ఆర్థిక దేశంగా ఎలా నిలబెడతావు అని ప్రశ్నించారు. దేశంలో ఉన్న ప్రభుత్వంగా సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు




దారా దత్తం చేస్తూ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజెపికి సహకరిస్తున్న టిడిపి, వైసిపి, జనసేన లాంటి పార్టీలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి నాయకులు డాక్టర్ బూసిరాజు అచ్యుతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఏఐటీసీ జిల్లా కన్వీనర్ వై. ఎన్. భద్రం, సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు, కోన లక్ష్మణ, ఎల్వి రమణ, పెంటకోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం



పరవాడ , మార్చి 23, మేజర్ న్యూస్ భగత్ సింగ్ వర్ధంతిని కోర్కెల దినంగా పాటించాలని ఐజేయు జాతీయ కార్యవర్గం నిర్ణయించింది. ఈ మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శనివారం తహసిల్దార్ ఎస్. గణపతిరావు కు పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఇతర సంఘాల సభ్యులు అందజేశారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల, మీడియా సంస్థల భద్రతకు జాతీయస్థాయిలో ఒక ప్రత్యేకచట్టం చేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డును నియమించాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వళ్తామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కోశాధికారి సిహెచ్ లోకేష్, పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రవికుమార్, విశ్వనాథం, బాబు, చందు, ఇతర సంఘాల సభ్యులు ఎండి రాజు, రామస్వామి, మోహనరావు, ఈశ్వరరావు, రాధాకృష్ణ, శ్రీను, నాయుడు, సురేష్, తదితరులు పాల్గొన్నారు

## మరింత అభివృద్ధి దిశగా అనకాపల్లిని తీర్చిదిద్దుతా.



అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కుమద్దతుగా 81వ వార్డు కార్పొరేటర్ పీలా సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 81 వార్డ్ ప్రజలు అందరూ మా మద్దతు మళ్ళీ వైఎస్సార్సీపీకే అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్ ఇంటింటికీ వెళ్లి అవకాశం ఇచ్చి గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. మళ్ళీ మన పార్టీ అధికారంలోకి వచ్చాక మరింత అభివృద్ధి దిశగా అనకాపల్లిను తీసుకువెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన నాయకులు పలకా రవి, పీలా శ్యామ్, దాడి నారాయణరావు, రత్నకుమారి, రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు, ఆళ్ళ నాగేశ్వర రావు, పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ విజేత గాజువాక

### విజేత లకు బాహుమతులు ప్రధానం



మహారాణిపేట మార్చ్ 23విశాఖ జర్నలిస్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శనివారము తో ముగిసింది. ఆంధ్ర మెడికల్ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించిన ఈ పోటీల్లో గాజువాక జట్టు విన్నర్ గా నిలిచింది.. ఆతిధ్య జట్టు రన్నర్ కప్ ను దక్కించుకొంది.ముగింపు వేడుకలు కి సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు ముఖ్య అతిధి గా హాజరైవిజేతలు కి ట్రోఫీ లు అందచేశారు..ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ. నిరంతరం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు ఇటువంటి. క్రీడా పోటీలు వల్ల. శారీరక దేహదారుఢ్యం మానసిక ప్రశాంతత కలుగుతుంది అన్నారు. ఎప్పటికప్పుడు పరవాడ గాజువాక గోపాలపట్నం. పెందుర్తి విశాఖపట్నంలో ఈ టోర్నల్ నిర్వహించడం వల్ల. అనేకమందికి ఆడే అవకాశం కలుగుతుంది అన్నారు. జర్నలిస్టులకు. తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన వాల్మీకి నాగరాజు మాట్లాడుతూ. గత కొద్ది రోజులుగా తాను అనేక టోర్నమెంట్లు నిర్వహించాను అన్నారు. భవిష్యత్తులో ఈ అసోసియేషన్ ద్వారా మెగా టోర్నమెంట్ నిర్వహించేందుకు. ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. విశాఖ జర్నలిస్టుల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రామకృష్ణ. కార్యదర్శి అనిల్. పలువురు సభ్యులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు బ్యాటింగ్ చేసి శ్రీనుబాబు క్రీడాకారులను ఉత్సాహపరిచారు

## కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల గ్రీవెన్స్ కేంద్రం ఏర్పాటు

### -కమాండ్ కంట్రోల్ కేంద్రం నోడల్ అధికారి పి.ప్రసాద్



అనకాపల్లి, మార్చి23, మేజర్ న్యూస్ జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల గ్రీవెన్స్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమాండ్ కంట్రోల్ కేంద్రం నోడల్ అధికారి, మత్స్యశాఖ డి.డి పి.ప్రసాదు ఒక ప్రకటనలో తెలిపారు. 08924-22655599 నెం.తో ల్యాండ్ లైన్ ఫోన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించి ఏ గ్రీవెన్స్ నైనా ఈ ఫోన్ నం.కు ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. ఇప్పటికే అందుబాటులో వున్న టోల్ ఫ్రీ నం.1950 కూడా అందుబాటులో వుంటుందని చెప్పారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి గ్రీవెన్స్ తెలియజేయడానికి 24 గంటలు అందుబాటులో వుంటుందని తెలిపారు.

## కోడూరు పిన్నవలస బాడంగిలో పోలీసులు కవాతు



బాడంగి, మార్చి 23, మేజర్‌న్యూస్: మండలంలోని కోడూరు పిన్నవలస బాడంగి గ్రామాలలో బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు బాడంగి ఎస్సై ఆర్ జయంతి ఆధ్వర్యంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మూడు గ్రామాల ప్రజలతో మమేకమై, గ్రామసభలు నిర్వహించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ప్రలోభాలకు లొంగొద్దని, ప్రజలకు అవసరమైన రక్షణ కల్పిస్తామని భరోసా కల్పించి, ప్రజల్లో స్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపారు. , ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకు మీరంతా పోలీసులకు సహకరించాలని, ఎన్నికల నిబంధనలను, ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని వారు హెచ్చరించారు కేంద్ర బలగాలు బాడంగి పోలీసులు కలిసి మూడు గ్రామాల్లో గల వీధులను సందర్శించి ప్రజల్లో ధైర్యాన్ని నింపి గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం అని వారు భరోసా ఇచ్చారు.

# కార్యకర్తల నిర్ణయమే శిరోధార్యం -కలమట

### - ఇండిపెండెంట్ గా పోటీ చేసే అవకాశం
### - యం పి రామ్మోహన్నాయుడుకు మనఓట్లు అక్కర్లేదా

కొత్తూరు, మార్చి 23, మేజర్‌న్యూస్: పార్టీ అధిష్టానం టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించిన ఇరవై నాలుగు గంటల గడవక ముందే మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ సంచలన ప్రకటన చేశారు.కార్యకర్తలు ఏ నిర్ణయానికి తాను శిరోధార్యం వహిస్తానని కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. కొత్తూరు మండలం మాతల లో ఆయన క్యాంపు కార్యాలయం లో ఆయనకు పరామర్శించేందు వచ్చిన కార్యకర్తల తో కలసినప్పుడు ఈ విధంగా అన్నారు. టిక్కెట్ ప్రకటించి 24 గంటలు దాటింది యంపి రామ్మోహన్, రాష్ట్ర అధ్యక్షులు గాని ఫోన్ చేయలేదని ఆవేదన ఆయన వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాలు పార్టీ ఆదేశాలు మేరకు పలు కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తే నమ్మించి మోసం చేయడమా అన్నారు డబ్బులు రాజకీయం చేయాల్సివస్తే కలమట కుటుంబం రాజకీయాలు విడిచి పెట్టుకొంటారని అన్నారు. కనీసం ఫోన్ చేయని యంపి రామ్మోహన్ నాయుడు కు మన ఓట్లు అక్కర్లేదా అంటూ ప్రశ్నించారు.విషపూరిత రాజకీయాలకు బాలపోయామన్న ఆవేదన వ్యక్తం చేశారు. మీ అందరూ ఇప్పుడున్న ఉత్సాహంతో తనకు అండగా ఉంటే ఉత్తరాంధ్ర జోన్ 1లో కలమట సత్తా ఏమిటో చూపిస్తామని ఉద్వేగభరితంగా ప్రకటించారు.



కార్యకర్తలు ఇండిపెండెంట్ గా పోటీచేయాలని ఒత్తిడి చేయగా ఆదివారం నివగాం లో జరిగే నియోజక వర్గ స్థాయి సమావేశం ప్రకటిస్తామన్నారు. యం పి అభ్యర్థి గా కలమట తనయుడు సాగర్ పోటీ చేసేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. పార్టీ చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, బాదుడే బాదుడు, చంద్రబాబు అరెస్ట్ సమయం లో నలపై రోజులు దీక్షలు చేస్తే ఎటువంటి కార్యక్రమాలు చేపట్టని వానికి టిక్కెట్ ఇవ్వడం కలమట కుటుంబాన్ని మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. జిల్లా లో సుమారు మూడున్నర లక్షల మంది తూర్పు కాపులు ఉంటే ఎటువంటి ప్రోత్సాహం లేకుండా పద్ధతి ప్రకారం అణచివేశారని ఆరోపించారు తూర్పు కాపులకు జిల్లాలో ఎక్కడ ప్రాధాన్యత కల్పించారని ప్రశ్నించారు. కార్యకర్తలు అండగా ఉంటే కలమట సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## రమణమూర్తి బాగున్నారా.. విజయం మీదే..
### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



నరసన్నపేట, మార్చి 23, మేజర్‌న్యూస్: విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల కార్యశాలలో పాల్గొన్న నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బగ్గు రమణమూర్తిని ఆప్యాయంగా పలకరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్. విజయం వైపు దూసుకుపోవాలని ఎమ్మెల్యేగా తిరిగి రావాలని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ బాగుంది. మీ అభ్యర్థిత్వం వైపే ఎక్కువ మంది ప్రజలు మొగ్గు చూపుతున్నారని, విజయానికి చేరువలో ఉన్నారు. ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగండని లోకేష్, రమణమూర్తికి సూచించారు.

# ఆలోచించి ఓటు వేయండి

## వైసీపీ ఎంపీ ఎం ఎల్ ఏ అభ్యర్థులు బెల్లాన, తలే

వంగర, మార్చి 23, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని ప్రతి ఒక్క ఓటర్ ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని విజయనగరం పార్లమెంట్ వై సీపీ అభ్యర్థి బెల్లాన చంద్ర శేఖర్,రాజాం ఎం ఎల్ ఏ అభ్యర్థి తలే రాజేష్ కోరారు.శనివారం నాడు మండలంలో కొండచాకరాపల్లి,రాజులగుమ్మడ, రుషింగి. వీవీ అర్వేట తదితర గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీలక తీతంగా, కుల మతాల బేధాలు చూడకుండా తమకు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందేలా చేశామన్నారు.మీ సమస్యలు,మా సమస్యగా భావించి వాటిని తీర్చే బాధ్యత మాదని తెలియజే స్తున్నామన్నారు. మీకోసం ఎల్లవేళలా, రాత్రనక పగలనక అందుబాటులో ఉంటూ ఒక అన్నలా, తమ్ముడిలా పనిచేస్తామని వారు ఓటర్లకు వివరిస్తున్నారు. అలాగే వి.వి.ఆర్ పేట గ్రామంలో "ప్రజా దీవెన" కార్యక్రమం నిర్వహిస్తూ ఓటర్లను కలిశారు. ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మమ్మలను గెలి పించాలని కోరారు. పెదరాజులగుమ్మడజి లో కొన్ని కుటుంబా ల వారు వైసీపీ లో చేరినట్లు వైసీపీ



నాయకులు తెలి పారు.ఎన్నికలు ప్రచారంలో భాగంగా ప్రచారంకి వెళ్ళిన పార్లమెంటు అభ్యర్థి బెల్లానచంద్రశేఖర్ కు, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ కు వీవీ ఆర్ పేటలో కోలాటం, తప్పెడగుల్లు, తీన్ మార్, పూల దండలతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి ప్రతినిధి కరణంసుదర్శన్ రావు, వైస్ ఎంపీపీ కిమిడిఉమామహేశ్వర రావు, జెసియస్ మండల కన్వీనర్ మరిచర్ల విజయలక్ష్మి, సర్పంచ్ లు, ఎంపిటిసి లు,వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, సోషల్ మీడియాలో కన్వీనర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ వర్క్ షాపులో మాడుగుల టీడీపీ, జనసేన, బిజెపి అభ్యర్థి పైలా ప్రసాదరావు



మాడుగుల, మార్చి 23, మేజర్‌న్యూస్: మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలిచే ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులకు శనివారం విజయవాడలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావాళి, అభ్యర్థులకు ఉండే హక్కులు, అధికార పక్ష కుట్రలు మీద అభ్యర్థులకు వర్క్ షాప్‌లో దిశా నిర్దేశం చేశారు. టిడిపి, జనసేన, బిజెపి మాడుగుల అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు ఈ వర్క్ షాప్‌కు అబ్జర్వర్ కర్రోతు నర్సింగరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పైలా పలువురు సీనియర్ నేతలను కలుసుకుని వివిధ అంశాలను చర్చించారు.

# మాడుగులలో జర్నలిస్టుల కోర్కెల దినం

మాడుగుల, మార్చి 23, మేజర్‌న్యూస్: మాడుగులలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని కోర్కెల దినంగా పాటిస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శనివారం మాడుగుల తహసిల్దార్ టి.సత్యనారా యణకు మాడుగుల ప్రెస్ క్లబ్.ప్రతినిధులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సంస్థలు, జర్నలిస్ట్ భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ కు యాజమాన్యాలు కనీస వేతనాలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు ఉన్న విలేఖర్లకు కనీసం రూ. 5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న విలేఖర్లకు గతంలో ఇచ్చి రద్దు చేసిన రైల్వే పాస్‌లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు రొబ్బా శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు లీడర్ సురేష్, కరణం నారాయణరావు, కుప్పిలి భవాని శంకర్, తాకాశి శ్రీను, గొర్లి శివ, మజ్జి సతీష్, దర్మిశెట్టి పైడినాయుడు, దాసరి అచ్యుతరావు, వారాధి శివ,



మణికంఠ, తేతకుల జనార్ధన్ పాల్గొన్నారు.